వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

విలేకరులు కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు దిగువ తెలిపిన ప్రాంతములలో విలేకరులు కావలెను.
గాజువాక, పాయకరావుపేట, కోటవురట్ల, నర్సీపట్నం, అడ్డురోడ్డు, తాళ్లపాలెం, పాడేరు, ఎస్.కోట, కొత్తవలస, పెందుర్తి, ఆనందపురం, తగరపువలస, విజయనగరం, శ్రీకాకుళం రూరల్.
సంప్రదించండి : 9393949345, 7013785256

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 147 విశాఖపట్నం, 21 మార్చి 2023 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## దేశంలోనే అతిపెద్ద స్కామ్ ఇది: సీఎం జగన్



**అమరావతి:** ఏపీ అసెంబ్లీలో స్కిల్ డెవలప్మెంట్ స్కాంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ దేశ చరిత్రలోనే స్కిల్ డెవలప్మెంట్ స్కాం అతిపెద్దదని స్పష్టం చేశారు. విద్యార్థుల పేరుతో జరిగిన అతిపెద్ద స్కామ్ ఇది అని తెలిపారు.

'స్కిల్ పేరిట గత ప్రభుత్వం అడ్డంగా దోచుకుంది. రాష్ట్రంలోనే కాదు దేశ చరిత్రలోనే అతిపెద్ద స్కామ్ ఇది. డబ్బులు దోచేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య. డబ్బులు కొట్టేయడంలో చంద్రబాబు చూపించిన అతిపెద్ద స్కిల్ ఇది. రూ.371 కోట్లు హారతి కర్పూరంలా మాయం చేశారు. ఈ డబ్బులను షెల్ కంపెనీ ద్వారా మళ్లించారు. విదేశీ లాటరీ తరహాలో స్కాంకు పాల్పడ్డారు. పక్కా స్కిల్‌డ్ క్రిమినల్ చేసిన స్కామ్ ఇది. నారా చంద్రబాబు నాయుడు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. కేబినెట్‌లో ఒకటి చెప్పి వాస్తవంగా మరొకటి చేశారు. ఈ స్కామ్ ఏపీలో మొదలై విదేశాలకు పాకింది.

**చంద్రబాబు ముఠా విజన్ ఇది..**

విదేశాల నుంచి షెల్ కంపెనీల ద్వారా తిరిగి సొమ్ము రాష్ట్రానికి వచ్చింది. వ్యూహం ప్రకారం ముఠాగా ఏర్పడి రూ. 371కోట్లు కొట్టేశారు. చంద్రబాబు ముఠా విజన్ ప్రకారం స్కామ్ చేశారు. దోచేసిన డబ్బును ఎలా జేబులోకి తెచ్చుకోవాలో బాబుకు బాగా తెలుసు. ఇన్వెస్టిగేషన్ చేస్తే ఏం చేయాలో బాబు పక్కాగా ప్లాన్ చేశారు. ఇవన్నీ ఒక క్రిమినల్ మాత్రమే చేయగలడు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన 2 నెలలకే ఈ స్కాం ఊపిరిపోసుకుందన్నారు. ఏదైనా ప్రాజెక్ట్ చేపడితే పూర్తి చర్చ జరగాలి. చంద్రబాబు టెండర్ల ప్రక్రియ కూడా చేపట్టలేదు. లోపాయికారీ ఒప్పందంతో దోపిడీకి పాల్పడ్డారు' అని అన్నారు.

**ఎల్లో మీడియాలో ఎందుకు నోరు మెదపలేదు..**

సీమెన్స్ అనే ప్రైవేటు సంస్థ రూ.3వేల కోట్లు ఇస్తుందని ప్రచారం చేశారు. ఒక ప్రైవేటు కంపెనీ ఎక్కడైనా రూ. 3వేల కోట్ల గ్రాంట్ ఇస్తుందా?. డీపీఆర్‌ను సైతం తయారు చేయించలేదు. సీమెన్స్ కంపెనీలోని వ్యక్తితో లాలూచీపడ్డారు. చంద్రబాబు అన్ని నిబంధనలను బేఖాతరు చేశారు. ఆయన చెప్పిందే వేదం అన్నట్లుగా ప్రవర్తించారు. ఈ

(మిగతా 2లో)

## జి - 20 సదస్సుకు నగరం ముస్తాబు






**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈనెల 28-30 మధ్య జరుగనున్న జి-20 దేశాల సదస్సుకు దాదాపు సుందరీకరణ పనులు పూర్తి అయ్యాయని జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖ నగర అందాలను జి-20 సదస్సుకు వచ్చే అతిధులు మెచ్చే విధంగా తీర్చిదిద్దుతామని, దాదాపు పనులు పూర్తి అయ్యాయని, మిగిలిన పనులు మరో 3 రోజులలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించామని తెలిపారు. సువిశాలమైన సముద్ర తీర ప్రాంతంగల విశాఖ నగర అందాలు అతిధులను ఆకర్షించే విధంగా తీర్చి దిద్దుతున్నామని, అతిధులు విశాఖ నగరంలో పర్యటించే సమయంలో జివిఎంసి చేపడుతున్న పలు ప్రాజెక్టులను వారికి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరిస్తామని తెలిపారు. అందుకు సంబంధించి ఆయా ప్రాజెక్టు అధికారులకు సూచనలు ఇచ్చామన్నారు. జి-20 సదస్సు జరిగే ప్రాంతాలకు తెలిపేందుకు సంబంధించిన టోల్ ఫ్రీ నెంబరు ఏర్పాటుచేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నందున ఈ సదస్సును ఎటువంటి లోటుపాటులు లేకుండా అన్ని విభాగాల అధికారుల సమన్వయంతో కలసి పనిచేస్తున్నామన్నారు.

## విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టు పట్ల రాష్ట్ర ప్రభుత్వ తీవ్ర నిర్లక్ష్యం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం నుండి విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టు కు ఎటువంటి ప్రతిపాదన లేదని కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ హర్దీప్ పూరి తెలియజేశారు.

రాజ్యసభలో ఎంపీ జీవీఎల్ నరసింహారావు అడిగిన ప్రశ్నకు కేంద్ర గృహనిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి హర్దీప్ పూరి సమాధానమిస్తూ, విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్ట్ మంజూరు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి ఎటువంటి ప్రతిపాదన లేదని తేల్చి చెప్పారు.

నవరించిన మెట్రో రైలు విధానం, 2017 ప్రకారం మెట్రో రైలు ప్రతిపాదనను మళ్లీ సమర్పించాలని భారత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరినప్పటికీ ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ప్రతిపాదనను రాలేదని హర్దీప్ పూరి లిఖితపూర్వక సమాధానంలో పేర్కొన్నారు.

కాగా,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018 సంవత్సరంలో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (PPP) కింద లైట్ రైల్ ప్రాజెక్ట్‌ను నిర్మించాలనుకుంటున్నట్లు తెలియజేసిందని ,మరియు కొరియా (కొరియన్ ఎగ్జిమ్ బ్యాంక్) నుండి ఆర్థిక సహాయం కోసమై భారత ప్రభుత్వాన్ని అభ్యర్థించిందని కేంద్ర మంత్రి తెలిపారు. ఈ ప్రతిపాదనను భారత ప్రభుత్వం కొరియన్ EXIM బ్యాంక్‌కు అందించగా సంబంధిత బ్యాంక్ ఈ ప్రాజెక్ట్‌కు నిధులు అందించలేమని

(మిగతా 2లో)

## విజయసాయి ప్రశ్నకు మంత్రి సమాధానం



**న్యూఢిల్లీ:** కృష్ణా నదీ జలాల పంపిణీపై కృష్ణా వాటర్ డిస్‌ప్యూట్ ట్రైబ్యునల్-1 (కేడబ్ల్యూడిటి-1) జారీ చేసినఅవార్డుకు లోబడే కర్నాటకలోని అప్పర్ భద్ర ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా కల్పించినట్లు జల శక్తి మంత్రి శ్రీ బిశ్వేశ్వర్ తుడు వెల్లడించారు. అప్పర్ భద్ర ప్రాజెక్ట్ కారణంగా నదీ పరివాహక ప్రాంతమైన దిగువ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ ప్రాంతంలో నీటి లభ్యతపై ఏ విధమైన ప్రభావం పడుతుందో అంచనా వేశారా అని రాజ్యసభలో సోమవారం వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం తెలిపారు. రాయలసీమతోపాటు కృష్ణా బేసినల్‌లో వివిధ ప్రాంతాల్లో నీటి లభ్యతను పరిశీలించిన మీదటే కృష్ణా వాటర్ ట్రైబ్యునల్ -1 అవార్డును ప్రకటించింది. ఈ అవార్డును 1976లో కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసింది. అప్పర్ భద్ర ప్రాజెక్ట్‌లో ప్రతిపాదించిన కృష్ణా జలాల వినియోగం కర్నాటక రాష్ట్రానికి ట్రైబ్యునల్ -1 జరిపిన కేటాయింపుల పరిధిలోనే ఉంది. అందుకే సాగునీరు, వరద నియంత్రణ, బహుళార్ధసాధక ప్రాజెక్ట్‌లపై ఏర్పాటైన అడ్వైజరీ కమిటీ అప్పర్ భద్ర ప్రాజెక్ట్‌ను ఆమోదించిందని మంత్రి వివరించారు.

కేంద్ర జల సంఘం (సిడబ్ల్యుసి) మార్గదర్శకాల ప్రకారం ట్రైబ్యునల్ అవార్డు ప్రకటించి ఉండి, దానికి

(మిగతా 2లో)

## 22 నుంచి రామనారాయణంలో శ్రీరామ వసంత నవరాత్రి మహోత్సవములు




**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో ఈనెల 22వ తేదీ నుండి 31వ తేదీ వరకు శ్రీరామ వసంత నవరాత్రి మహోత్సవములు నిర్వహించనున్నామని ఎన్సిఎస్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు .22వ తేదీ నుంచి 28వ తేదీ వరకు ఎం ఎస్ రామారావు గారి మనవడు పి శ్రీనివాస స్వామి చే సుందరకాండ కథాగాన సప్తాహం ఉంటుందని భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈనెల 30వ తేదీన శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం 6:30 కు సీతారాములకు పంచామృత అభిషేకాలు, ఉదయం 11 గంటలకు రామతారక మంత్ర హోమం ,సాయంత్రం ఐదు గంటలకు వైఖానస ఆగమ అనుసారముగా సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నామని అన్నారు .31వ తేదీ ఉదయం 9 గంటలకుశ్రీరామ పట్టాభిషేకం ,సాయంత్రం

(మిగతా 2లో)

## జివిఎంసి చేపడుతున్న పలు సంక్షేమ పథకాల అమలు భేష్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మెప్మా మరియు యుసిడి విభాగం మహిళల కొరకు చేపడుతున్న కార్యక్రమాల అమలు చాలా బాగున్నాయని కేరళ కుడంబశ్రీ ఎగ్జిక్యుటివ్ డైరెక్టర్ జాఫర్ మాలిక్ తెలిపారు. సోమవారం ఆయన జివిఎంసి మెప్మా చేపడుతున్న పలు సంక్షేమ కార్యక్రమాలు అధ్యాయనం చేసేందుకు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కూరగాయల వెండింగ్ మార్కెట్, రామకృష్ణ థియేటర్ ఏరియా, శ్రీ హరిపురం అరుషి అంగడి, భీమ నగర్ నిరాశ్రయుల వసతి గృహాన్ని సందర్శించి వారితో ముఖాముఖీగా మాట్లాడారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మహిళల ఉన్నతికి, వారి అభివృద్ధికి చేస్తున్న కృషిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జివిఎంసి నాలుగవ జోన్ సూర్యాభాగ్ లో ని సమావేశ మందిరంలో ప్రాజెక్ట్ డైరెక్టర్(యుసిడి) కె వి పాపునాయుడు యుసిడి సిబ్బందితో సమీక్షించారు. కేరళ రాష్ట్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై చర్చించారు. స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసి బ్యాంకు లింకీజి ద్వారా ఆర్థిక సహాయం చేసే వారికి చేయూతను అందించడం, అలాగే స్వయం సహాయక సంఘాలు తయారుచేసిన ఉత్పత్తులను ఈ-మార్టు ద్వారా విక్రయించుటకు సెల్లార్ పోయింట్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రాజెక్ట్ డైరెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో మెప్మా రాష్ట్ర మిషన్ మేనేజర్లు ప్రభావతి, ఎన్ ఎన్ ఆర్ శ్రీనివాస్, డిపిఓ లు రామలక్ష్మి, సత్యనారాయణ, ఎపిడి పద్మావతి, డిఎంసిలు నాగరాజు, రమేష్, డిఆర్పి బాల శేఖర్, సిఓలు తదితరులు పాల్గొన్నారు.

ఉగాది ముహూర్తం
ఓం శ్రీ మహా గణాది పతయే నమః



కొత్తఅమావాస్య :తేదీ 21.3.2023 ది మంగళవారం -శ్రీ శుభకృతనామ సంవత్సరం పాల్గుణ బహుళ అమావాస్య బికొత్త అమావాస్య.
ఉగాది తేదీ 22.3.2023 బుధవారం అనగా స్వస్తి శ్రీ చాంద్రమానేన శ్రీ శోభకృత్ నామ సంవత్సరం చైత్ర శుద్ధ పాడ్యమి - తెలుగు సంవత్సరాది -ఉగాది
ఉదయం 5గంటల నుండి 11గంటల లోపల నూతన వస్త్రధారణ, నింభ కుసుమ భక్షణ (ఉగాది పచ్చడి తీసుకొనుట ) పసుపు, బెల్లం, చింతపండు, బంగారం, వెండి మొదలయినా శుభకరమైన వస్తు సామాగ్రి కొనుటకు శుభం.
22:03:2023 బుధవారం ఉదయం 8:34 నిముషాలు (లేదా ) ఉదయం 10.02నిముషాలు నూతన దస్త్రములు (నూతన అకౌంట్ బుక్స్ )నూతన వ్యాపారం చేయుట శుభం. సాయంత్రం 3 గంటల నుండి 6గంటల లోపు తూర్పు దిశా గా ప్రయాణం కీ శుభం.
వేపా ధర్మ ఫణి (పురోహితులు).
సెల్ : 9502182995

## స్పందన అర్జీలను సత్వరంగా పరిష్కరించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ కె.యస్ విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ , ఎమ్మెల్సీ ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేసినందుకు సహకరించిన అధికారులు , సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేసారు . సోమవారం ఉదయం కలక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో స్పందన దరఖాస్తుల పరిష్కారం పై అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగులో ఉన్న పిటీషన్లు వెంటనే పరిష్కరించాలన్నారు. స్పందనలో వచ్చిన ఏ ఒక్క అర్జీ రీఓపెన్ కాకుండా ఆయా శాఖ అధికారులు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా స్థాయి అధికారులు అందరూ ఆయా శాఖల వారి స్పందనలో వచ్చిన అర్జీలను వారం చివర రోజున తప్పనిసరిగా పరిష్కారం చూపాలని అన్నారు. ప్రతిరోజు, అర్జీ వచ్చిన 24 గంటల లోపు వెబ్ సైట్ ఓపెన్ చేసి అర్జీని పరిష్కరించేందుకు తగు చర్యలు చేపట్టాలన్నారు.

జిల్లాలో వివిధ కార్యాలయాల్లో వికలాంగ పోస్టులు భర్తీ చేసేందుకు రోస్టర్ వెరిఫికేషన్ జరిపి సత్వరమే ఖాళీల వివరాలు పంపాలని ఆదేశించారు.

**22 వ తేదీన ఉగాది పండుగ వేడుకలు:**

తెలుగు సంవత్సర పండుగ ఉగాది వేడుకలు ఈ నెల 22 వ తేది బుధవారం విఎమ్మార్డిఏ చిల్డ్రన్ థియేటర్ వేదికగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అధికారులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

అనంతరం ప్రజల దగ్గర నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. సోమవారం స్పందన కార్యక్రమంలో 155 విజ్ఞప్తులు అందాయి.

(మిగతా 2లో)

## (మొదటి పేజీ తరువాయిలు)

### దేశంలోనే అతిపెద్ద స్కామ్ ఇది: సీఎం జగన్

స్కామ్‌పై ఎల్లో మీడియాలో ప్రశ్నించలేదు. స్కామ్‌పై దత్తపుత్రుడు కూడా మౌనంగా ఉన్నాడు. దోచుకో, పంచుకో, తినుకో అన్నదే వారి విధానం. ఎవడూ రాయడు.. ఎవడూ చూపడు.. ఎవడూ అడగడు. ఈ స్కామ్‌పై ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 ఎందుకు నోరు మెదపలేదు. ఇంత పెద్ద అవినీతిని ఎక్కడా చూడలేదు.

**చంద్రబాబు పాత్రే కీలకం?..** ఆరు క్లస్టర్లు ఏర్పాటు చేస్తామని జీవోలో చెప్పారు. ఒక క్లస్టర్‌కు రూ.546 కోట్లు ఖర్చు చేస్తామని చెప్పారు. మిగిలిన రూ.3వేల కోట్లు సీమెన్స్ ఇస్తుందని జీవోలో చెప్పారు. 90 శాతం సీమెన్స్, 10 శాతం ప్రభుత్వం భరిస్తుందని అన్నారు. సుమారు 3వేల కోట్లు సీమెన్స్ ఇస్తుందని ప్రచారం చేశారు. కేబినెట్ నిర్ణయం, ఒప్పందానికి సంబంధం లేకుండా జీవో స్వరూపాన్ని మొత్తం మార్చేశారు. జీవో వేరే, ఒప్పందం వేరు.. మరి ఎలా సంతకాలు చేశారు. ఈ ప్రాజెక్ట్ మొత్తం ఖర్చు రూ.3,356 కోట్లు. ఇందులో ప్రభుత్వ వాటా 10 శాతం. ఇందులో 90 శాతం సీమెన్స్, డిజైన్‌టెక్ భరిస్తుందన్నారు. 10 శాతం అంటే రూ. 371 కోట్లు ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. 3 నెలల కాలంలోనే ఐదు దఫాలుగా రూ.371 కోట్లు విడుదల చేశారు. చంద్రబాబు పాత్ర లేకుండా ఇంత పెద్ద స్కాం జరుగుతుందా?.

**తీగ లాగితే డొంక కదిలింది..**

నేను బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బులు వేస్తే.. చంద్రబాబు బటన్ నొక్కితే తిరిగి ఆయన ఖాతాలోకే సొమ్ము జమ అయ్యింది. డబ్బును గ్రాంట్‌గా ఇస్తే మళ్లీ తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదు. కానీ ఒప్పందంలో ఎక్కడా గ్రాంట్ ఇన్ ఎయిడ్ అనే ప్రస్తావనే లేదు. తీగ లాగితే డొంక కదిలింది. ఈ స్కాంలో ప్రధాన ముద్దాయి చంద్రబాబు. సీమెన్స్ సంస్థ కూడా ఇంటర్నెల్ దర్యాప్తు జరిపింది. ప్రభుత్వ జోవోతో తమకు ఎలాంటి సంబంధం లేదని సీమెన్స్ చెప్పింది. ఈ వ్యవహారంతో తమకు సంబంధంలేదని సీమెన్స్ స్పష్టం చేసింది. ఇలాంటి స్కీమ్‌లు తమ సంస్థలో లేవని సీమెన్స్ తెలిపింది.

**జీఎస్టీ అధికారులు కూపీ లాగారు..**

షెల్ కంపెనీల ?ద్వారా తిరిగి మళ్లీ ఆయన జేబులోకే డబ్బులు వచ్చి చేరాయి. రూ. 371 కోట్లు చంద్రబాబు, ఆయన మనుషులు తినేశారు. మనీలాండరింగ్ ద్వారా డబ్బు ఆయన చేతుల్లోకి వచ్చింది. ఈ స్కాంపై గత ప్రభుత్వ హయాంలోనే ఫిర్యాదు వచ్చింది. సర్వీస్ ట్యాక్స్ కట్టకపోవడంతో జీఎస్టీ అధికారులు కూపీ లాగారు. 2017లో ఈ స్కామ్‌ను జీఎస్టీ అధికారులు వెలికితీశారు. స్కిల్లర్, డిజైన్‌టెక్ సర్వీస్ ట్యాక్స్ కట్టకుండా క్లెయిమ్ చేశారు. ఫేక్ ఇన్‌వాయిస్‌లను సృష్టించినట్టు గుర్తించారు.

ఈ స్కామ్‌లో నిందితులను అరెస్ట్ చేస్తే గగ్గోలు పెడుతోంది. ఆధారాలతో అరెస్టులు జరిపితే కక్షసాధింపు అంటున్నారు. నిందితులను ఈడీ అరెస్ట్ చేసి ట్వీట్లు కూడా చేసింది. వాస్తవాలు తట్టుకోలేక కట్టుకథలు అల్లుతున్నారు. గత ప్రభుత్వంలో గజదొంగల ముఠా దోచుకుంది. ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5లు గజదొంగల ముఠా. బాబును కాపాడేందుకు ఈ గజదొంగల ముఠా ప్రయత్నాలు చేస్తోంది. నేరగాళ్లకు సరైన సమయంలో దేవుడు మొట్టికాయలు వేస్తాడు. చంద్రబాబు చేతిలో ఎక్కువ మీడియా ఉంది. నిజాన్ని అబద్ధం చేయగలరు.. అబద్ధాన్ని నిజం చేయగలుగుతారు' అని తెలిపారు.

### విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టు పట్ల రాష్ట్ర ప్రభుత్వ తీవ్ర నిర్లక్ష్యం

తెలియచేసిందనీ ఏప్రిల్, 2019లో ఈ విషయమై GoAP కి కేంద్రం విశాఖపట్నం మెట్రో ప్రాజెక్ట్ ప్రతిపాదన విషయమై రుణ సహాయం కోసం ఇతర ద్వైపాక్షిక/బహుపాక్షిక ఏజెన్సీలకు సంప్రదించవచ్చని సలహా ఇవ్వడం జరిగిందని అయితే, ఇప్పటి వరకు విశాఖపట్నం లైట్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ కోసం ఇతర ద్వైపాక్షిక/బహుపాక్షిక ఏజెన్సీ నుండి ఆర్థిక సహాయం ప్రతిపాదనను GoAP సమర్పించ లేదని మంత్రి తెలియజేశారు.

పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి సమాధానంపై ఎంపీ జీవీఎల్ నరసింహారావు వ్యాఖ్యానిస్తూ, విశాఖపట్నంకు ఎంతో అవసరమైన మెట్రో రైలు ప్రాజెక్టు రాకపోవడానికి వైసీపీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం,నిరాసక్తి కారణమని వ్యాఖ్యానిస్తూ, వైసిపి ప్రభుత్వం విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణానికి కొత్త ప్రతిపాదనలు రూపొందించి, వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (విజిఎఫ్) కోసం కేంద్ర ప్రభుత్వం నుండి సహకారం తీసుకోవాలని ఎంపీ జీవీఎల్ అన్నారు.

ప్రధాని మోడీ రైల్వే రంగంలో వందే భారత్ రైలు వంటి విప్లవాత్మకమైన అభివృద్ధి చూపిస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మెట్రో రైలు వంటి అవకాశాలను అందిపుచ్చుకోలేకపోవడం రాష్ట్ర ప్రభుత్వ తీవ్ర నిర్లక్ష్యానికి మరియు చేతకానితనానికి నిదర్శనం అని ఇది విశాఖ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమని అని ఎంపీ శ్రీ జీవీఎల్ వ్యాఖ్యానించారు.

### విజయసాయి ప్రశ్నకు మంత్రి సమాధానం

అనుగుణంగా కేటాయించిన నదీ జలాల వినియోగం కోసం ప్రణాళికాబద్ధమైన ప్రాజెక్ట్ చేపట్టినపుడు ఆ నదీ పరివాహక ప్రాంతంలోని ఇతర రాష్ట్రాల అభిప్రాయాలను కేంద్ర జల సంఘం కోరబోదని మంత్రి పేర్కొన్నారు. అయితే అప్పర్ భద్ర ప్రాజెక్ట్‌పై 2021 డిసెంబర్‌లో జరిగిన హై పవర్డ్ స్టీరింగ్ కమిటీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లేవనెత్తిన అభ్యంతరాలపై కేంద్ర జల సంఘం ఆంధ్రప్రదేశ్, కర్నాటక అధికారులతో పునఃవిచారణ జరిపింది. అనంతరం 2022 ఫిబ్రవరిలో జరిగిన పవర్డ్ స్టీరింగ్ కమిటీ సమావేశంలో కృష్ణా ట్రిబ్యునల్-1 అవార్డులో కర్నాటకకు చేసిన నదీ జలాల కేటాయింపులకు లోబడే అప్పర్ భద్ర ప్రాజెక్ట్ నిర్మిస్తున్నట్లు కేంద్ర జల సంఘం పునరుద్ఘాటించిందని జల శక్తి శాఖ సహాయ మంత్రి వివరించారు.

### 22 నుంచి రామనారాయణంలో శ్రీరామ వసంత నవరాత్రి మహోత్సవములు

ఏడు గంటల 30 నిమిషాలకు ఊంజల్ సేవ జరుగుతాయని పేర్కొన్నారు.భక్తులందరూ శ్రీరామనవమి ఉత్సవాల్లో పాల్గొనాలని కోరారు.

### స్పందన అర్జీలను సత్వరంగా పరిష్కరించాలి

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ శ్రీనివాస మూర్తి ,పోలీస్ అధికారులు , మున్సిపల్ అధికారులు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## దరఖాస్తును తిరస్కరిస్తే...కారణాన్ని చెప్పండి



**విజయనగరం:** ఈ నెలాఖరులోగా ప్రభుత్వ పథకాలను మంజూరు చేసి, గ్రౌండింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి బ్యాంకర్లను ఆదేశించారు. దీనికోసం ఈ వారం రోజుల్లో యుద్ధప్రాతిపదికన బ్యాంకులవద్ద ఉన్న పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి, ఆమోదించాలని స్పష్టం చేశారు. బ్యాంకుల వారీగా తిరస్కరించిన దరఖాస్తుల సంఖ్య, అందుకు కారణాలపై ఆరా తీశారు. కొన్ని బ్యాంకులు అధిక సంఖ్యలో దరఖాస్తులను తిరస్కరించడం, పెండింగ్‌లో పెట్టడం పట్ల ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఏ దరఖాస్తును తిరస్కరించినా, అందుకు కారణాలను దరఖాస్తుదారునికి తెలియజేయాలని స్పష్టం చేశారు. ఇప్పటివరకు తిరస్కరించిన దరఖాస్తులను కూడా మరోసారి పునఃపరిశీలన చేయాలని సూచించారు.

జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశం కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం జరిగింది. ఈ సమావేశంలో వివిధ ప్రభుత్వ పథకాల మంజూరు, డిసెంబరు వరకు సాధించిన ప్రగతిపై శాఖలవారీగా సమీక్షించారు. అర్హత ఉన్నవారికి రుణాలు ఇచ్చి ప్రోత్సహించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందన్నారు. ప్రతీ బ్యాంకుకు ఇచ్చిన లక్ష్యాల మేరకు ఆయా పథకాలకు రుణాలను ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. మరో పదిరోజుల్లో ఈ ఆర్థిక సంవత్సరం ముగియనున్నదని, అయినప్పటికీ కొన్ని బ్యాంకుల్లో పెద్ద సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్ ఉండటం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. కొన్ని బ్యాంకుల్లో మంజూరు చేసిన దరఖాస్తుల కంటే, తిరస్కరించినవే ఎక్కువగా ఉన్నాయని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అందుకు కారణాలను ఆరా తీశారు. చిన్నచిన్న కారణాలను చూపి దరఖాస్తులను తిరస్కరించవద్దని ఆదేశించారు. రెండుమూడు రోజుల్లో అన్ని దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పరిశ్రమల శాఖ, డిఆర్‌డిఏ, మెప్మా, ఉద్యానశాఖ, వ్యవసాయం తదితర శాఖల ద్వారా మంజూరు చేయాల్సిన రుణాలపైన, పథకాలపైనా, బ్యాంకుల వారీగా సమీక్షించారు.

జగనన్న తోడు పథకం క్రింద చిరువ్యాపారులకు ఇస్తున్న రుణాలపై దృష్టి పెట్టాలని, అధిక సంఖ్యలో వీటిని మంజూరుచేసి ఆదుకోవాలని సూచించారు. దీనికోసం వలంటీర్ల సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. పిఎంఇజిపి పథకం క్రింద స్థాపిస్తున్న యూనిట్లద్వారా ఎక్కువమందికి ఉపాధి కల్పించేలా చూడాలన్నారు. తీసుకున్న ప్రతీ రూ.3లక్షల రుణానికి లబ్దిదారుడు కాకుండా, అదనంగా కనీసం ఒక్కరికైనా ఉపాధి కల్పించాల్సిందేనని స్పష్టం చేశారు. దరఖాస్తును పరిశీలించి, అవసరమైతే యూనిట్ స్థాపించే ప్రదేశాన్ని కూడా సందర్శించాలని సూచించారు. మనుగడ సాధ్యం కాని యూనిట్లకు రుణాలు మంజూరు చేయొద్దని సూచించారు. డిఆర్‌డిఏ, మెప్మా ద్వారా మహిళా సంఘాలకు ఇస్తున్న రుణాలు సద్వినియోగం అయ్యేలా చూడాలన్నారు. అర్హత ఉన్న ప్రతీ రైతుకు పంట రుణాన్ని మంజూరు చేయాలన్నారు. భూమిలేని నిరుపేదలందరిచేతా జనధన్ ఖాతాలను తెరిపించాలని సూచించారు. సమయం తక్కువగానే ఉన్నప్పటికీ, ఈ నెలాఖరులోగా బ్యాంకులకు ఇచ్చిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, ఎల్‌డిఎం శ్రీనివాసరావు, నాబార్డు డిడిఎం నాగార్జున, జెడ్‌పి సిఇఓ ఎం.అశోక్‌కుమార్, డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, మెప్మా పిడి బి.సుధాకరరావు, జిల్లా వ్యవసాయాధికారి తారకరామారావు, పశు సంవర్ధకశాఖ జెడి డాక్టర్ వైవి రమణ, మత్స్యశాఖాధికారి నిర్మలాకుమారి, ఉద్యానశాఖాధికారి జమదగ్ని, నైపుణ్యాభివృద్ది అధికారి గోవిందరావు, పరిశ్రమలశాఖ జిఎం పాపారావు తదితర శాఖాధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రక్త హీనత పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించండి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో రక్తహీనత పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం కలక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఎస్.బి.సి.సి. (సోషల్ బిహేవియర్ చేంజ్ కమ్యునికేషన్) చైర్మన్ మరియు కలక్టర్ అధ్యక్షతన జరికింది. ఈ సమావేశంలో కలక్టర్ మాట్లాడుతూ, సామాజిక ప్రవర్తనలో మార్పు తీసుకు రావాలని, తద్వారా రక్త హీనతపై అవగాహన పెంపొందించాలని సూచించారు. జిల్లాలో అనీమియా పరీక్షలు నిర్వహిస్తున్నప్పటికీ రక్తంలో హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉండడం, దానివల్ల కలిగే నష్టాలు వారికి తెలియటం లేదని, వారికి అవగాహన కల్పించాల్సిన భాద్యత అందరూ తీసుకోవాలని కలక్టర్ సూచించారు. ముఖ్యంగా పిల్లలలో 70 నుండి 80 శాతం రక్త హీనతతో భాద పడుతున్నారని, దానిని నివారించి ఆరోగ్యకరమైన సమాజంగా తీర్చి దిద్దటానికి మనవంతు కృషి చేయాలని కలక్టర్ పిలుపునిచ్చారు. ఐసిడిఎస్, వెలుగు, విద్యా, వైద్య ఆరోగ్య, గిరిజన సంక్షేమ శాఖలు వారి వారి సమావేశాలలో రక్తహీనతకు సంబంధించి బాల్య వివాహాలు, పారిశుధ్య నిర్వహణ, చేతుల పరిశుభ్రత, విద్య, పౌష్టికాహారం, తదితర అంశాలపై చర్చించాలన్నారు. అదేవిధంగా పాటశాలలలో డ్రాప్ అవుట్స్ లేకుండా చూడాలన్నారు. ఈ అంశాలపై చర్చించటమే కాకుండా క్రింది స్థాయి సిబ్బంది ద్వారా వారి వారి సమావేశాలలో విస్తృతంగా చర్చించి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతి నెలలో రెండు, మూడు మండలాలలో కార్యక్రమాలు చెపట్టి అవగాహన కల్పించటం ద్వారా మార్పు సాధ్యమని కలక్టర్ స్పష్టం చేసారు. సమావేశాలు పక్కాగా నిర్వహించాలని, ముందస్తు షెడ్యుల్ పంపి, షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని, అందుకు సంబంధించిన ఫోటోలు కాకుండా, వీడియో క్లిప్పింగులు సమర్పించాలని ఆదేశించారు. ఏప్రిల్ నెలాఖరు నాటికి అన్ని మండలాలు పూర్తిగా కవర్ చేయాలని ఆదేశించారు.

అదేవిధంగా జిల్లాలో సుస్థిర అభివృద్ధికి నిర్దేసించిన లక్ష్యాలు సాధించటానికి కృషి చేయాలని, తద్వారా జిల్లాను సుస్థిర అభివృద్ధిలో ముందు భాగాన నిలబెట్టాలని కోరారు. నిరంతర అవగాహనా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో సామాజిక మార్పు సాధించ వచ్చన్నారు. విద్యా శాఖకు సంబంధించి డ్రాప్ ఔట్స్ లేకుండా చూడటం, పాటశాలలో శత శాతం మౌలిక సదుపాయాల కల్పన, బాలికల టాయిలెట్ల నిర్వహణ, వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి 10 నుండి 19 సంవత్సరాల యుక్త వయసు బాలికలపై ప్రత్యేక ద్రుస్టి సారించి రక్త హీనతకు గురి కాకుండా చర్యలు, రక్త హీనతతో ఉన్న గర్భిణీల పట్ల ప్రత్యేక శ్రద్ధ, ఐసిడిఎస్ కు సంబంధించి ఎదుగుదల లోపంతో ఉన్న పిల్లలు, తక్కువ బరువున్న పిల్లలపై ప్రత్యేక శ్రుద్ధ కనపరచాలన్నారు.

ఈ ఎస్.బి.సి.సి.సమావేశంలో శిక్షణా కలక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, సభ్యులైన గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు, ఐ.కొండలరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ బాషా, జిల్లా విద్య శాఖాధికారి, షేక్ సలీం బాషా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఎన్. సూర్య లక్ష్మి, ఎల్ డిఎం రవి తేజ, సిపిఒ ఎస్-ఎస్ఆర్కె పట్నాయిక్, ఎస్.బి.సి.సి. కోఆర్డినేటర్ ఎం. రమేష్ నాయుడు, పరిమళ ఫౌండేషన్,స్మైల్, గిరిజన చైతన్య వెల్ఫేర్ సొసైటీ, ట్రైబల్ కమ్యునిటీ డెవలప్మెంట్ సొసైటీ, సంజీవని మొదలగు స్వచ్చంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### 2024 జూన్ నాటికి కాకినాడ-శ్రీకాకుళం గ్యాస్ పైప్‌లైన్

**న్యూఢిల్లీ:** కాకినాడ-వైజాగ్-శ్రీకాకుళం సహజ వాయువు పైప్‌లైన్ నిర్మాణం వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తవుతుందని పెట్రోలియం శాఖ సహాయ మంత్రి శ్రీ రామేశ్వర్ తెలీ తెలిపారు. రాజ్యసభలో శ్రీ విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ముందుగా నిర్ణయించిన ప్రకారం ఈపైప్‌లైన్ నిర్మాణం 2022 జూన్ 30 నాటికి పూర్తి కావలసి ఉంది. అయితే దీని నిర్మాణ బాధ్యతలను పర్యవేక్షిస్తున్న ఆంధ్రప్రదేశ్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ విజ్ఞప్తి మేరకు పెట్రోలియం, నేచురల్ గ్యాస్ రెగ్యులేటరీ బోర్డు నిర్మాణం గడువును 2024 జూన్ 30 వరకు పొడిగించినట్లు వెల్లడించారు. కాకినాడ-విశాఖపట్నం-శ్రీకాకుళం సహజవాయువు పైప్‌లైన్‌నిర్మాణం, పర్యవేక్షణ కోసం 2014 జూలైలో పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్ రెగ్యులేటరీ బోర్డు ఆంధ్రప్రదేశ్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్‌ను అధీకృత సంస్థగా నియమించిందని మంత్రి తెలిపారు. 2021 జూన్ 30 నాటికి కాకినాడ నుంచి విశాఖపట్నం వరకు2022 జూన్ 30 నాటికి విశాఖపట్నం నుంచి శ్రీకాకుళం వరకు గ్యాస్‌పైప్‌లైన్ నిర్మాణం పూర్తి చేయాలని గడువు విధించిందని మంత్రి తెలిపారు. కోవిడ్ మహమ్మారి ప్రభావం, వర్షాకాలం కారణంగా పైప్‌లైన్ నిర్మాణ పనుల్లో ఎదురైన ఇబ్బందులు,నిధుల విడుదలలో జరిగిన జాప్యం కారణంగా నిర్మాణ గడువును పొడిగించాలని ఏపీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ చేసిన విజ్ఞప్తి మేరకు పెట్రోలియం బోర్డుగడువును 2024 జూన్ 30 వరకు పొడిగించినట్లు మంత్రి తెలిపారు.

## ఇళ్ల నిర్మాణం వేగవంతం కావాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఇళ్ల నిర్మాణం వేగవంతం కావాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. డివిజన్, మండల అధికారులతో సోమ వారం సాయంత్రం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గృహ నిర్మాణాలలో ప్రతి వారం వాటి నిర్మాణ దశలలో ప్రగతి కనిపించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఇంజినీరింగ్ సహాయకులు రూఫ్ కాస్టింగ్ (ఆర్.సి) దశలో ఉన్న ఇళ్లను ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం సందర్శించాలని ఆయన ఆదేశించారు. ఏప్రిల్ 15 నాటికి ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని ఆయన అన్నారు. రీ సర్వే లక్ష్యం నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆయన చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంయుక్త కలెక్టర్ ఓ.ఆనంద్, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.ఆర్.కృష్ణాజి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.రామ చంద్ర రావు, జిల్లా సర్వే సెటిల్మెంట్ అధికారి కె. రాజ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**పంచాంగం**

మంగళవారం 21-03-2023
శుభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం శిశిర రుతువు
ఫాల్గుణ మాసం

తిథి : బ. అమావాస్య రా. 11.41
నక్షత్రం : పూర్వాభాద్ర సా. 06.07
వర్జ్యం : తె. 03.15 ల 04.47



సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607

## గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారాన్ని సక్రమంగా అందించాలి




**విజయనగరం:** అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లకు, గర్భిణీలకు అందిస్తున్న ఆహారం నాణ్యమైనది గా ఉండాలని జె.సి మయూర్ అశోక్ తెలిపారు. సోమవారం స్పందన హాల్ వద్ద ఐసిడీఎస్ వారు పోషన్ పక్వడా లో భాగంగా ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శనను సందర్శించారు. పిల్లలకు, మహిళలకు అందించే పాల పేకెట్లను తనిఖీ చేసి, ఎక్సపైర్ తేదీ ని చూసి పాల ప్యాకెట్లను తీసుకోవాలని అన్నారు. పోర్టిఫైడ్ బియ్యాన్ని తనిఖీ చేసి నాణ్యత ఎలా ఉంటుందని ప్రశ్నించారు. రాగులు, జొన్నలు తదితర చిరు ధాన్యాలతో తయారు చేసిన వంటకాలను ఆసక్తి గా తిలకించారు. ఈ నెల 20 నుండి ఏప్రిల్ 3 వరకు 15 రోజుల పాటు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకూ పౌష్టికాహారం పై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఐసీడీఎస్ పి.డి శాంతకుమారి జె.సి కు వివరించారు. ఈ అవగాహనా కార్యక్రమలలో స్త్రీ శిశు అభివృద్ధి శాఖ తో పాటు డీఆర్డీఏ, మెప్మా, విద్య, వైద్య శాఖలు, సోషవెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ తో పాటు సచివాలయ సిబ్బంది కూడా భాగస్వాములు కానున్నారని తెలిపారు. ఈ15 రోజుల షెడ్యూల్ లో. రోజు వారీ పలు అంశాలను పొందుపరచడం జరిగిందని, ఏప్రిల్ 3 న ముగింపు నాడు అంగన్వాడీ కేంద్రాల్లో హెల్దీ బేబీ షో పోటీలు, బహుమతుల ప్రదానం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.డి.పి.ఓ ప్రసన్న, సుపరువైజర్లు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సాక్షిగా వైయస్సార్‌సీపీ ఎమ్మెల్యే సుధాకర్‌పై దాడి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** టీడీపీ సభ్యులు అసెంబ్లీ సాక్షిగా దాడి చేసి అవమాన పరిచారు. కానీ వైసీపీ ఎమ్మెల్యేలు దాడి చేసి అగౌరవం పరిచినట్టు వారి అనుకూల మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారు అని, దళితులను రాజకీయంగా ఆర్థికంగా ఎదగకుండా సమాధి చేయాలని చంద్రబాబు భావిస్తున్నాడు అని వైసీపీ దళిత ఎమ్మెల్యేలు అంతా టిడిపి కుట్రలను తిప్పికొడుతూ ఈ దాడిపై రేపు రాష్ట్రవ్యాప్తంగా నిరసన తెలుపుతాం అని తెలియచేశారు. సీఎం వైఎస్ జగన్ గారిని కలిసిన వైసీపీ దళిత ఎమ్మెల్యేలతో పాటు పార్వతీపురం నియోజకవర్గం , ఎమ్మెల్యే అలజంగి జోగారావు వెంట పాల్గొన్నారు.

## అర్జీ దారుకు నాణ్యమైన సమాధానాలు ఇవ్వాలి

**విజయనగరం:** సోమవారం కలెక్టరేట్ నందు నిర్వహించిన స్పందన కు ప్రజల నుండి 149 వినతులు అందాయి. వీటిలో వైద్య శాఖకు 10, డి.ఆర్.డి.ఏ కు 7, హౌసింగ్ కు 6, మున్సిపల్ శాఖ కు 6 అందగా అత్యధికంగా రెవిన్యూ కు సంబంధించి 108 వినతులు, మిగిలినవి ఇతర శాఖల కు చెందినవి అందాయి. ముఖ్యంగా సదరం, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, భూ సమస్యలు, గృహాల కోసం విజ్ఞప్తులు వచ్చాయి. ఈ వినతులను జిల్లా కలెక్టరు ఎ. సూర్య కుమారి, జె.సి మయూర్ అశోక్, ఉప కలెక్టర్లు సుదర్శన దొర, సూర్యనారాయణ, పద్మావతి స్వీకరించారు. ప్రతి రోజు అధికారులు వారి లాగిన్ లో వినతులను చూడాలని, అర్జీ దారులకు నాణ్యమైన సమాధానాలను ఇవ్వాలని సూచించారు.

రీ ఓపెన్ వినతుల పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి అర్థవంతమైన సమాధానాలను ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.

## హలీం సెంటర్ ప్రారంభించిన బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం జగదాంబ జంక్షన్లో 42వ వార్డు అధ్యక్షులు షేఖ్ జుబేర్, యాసిన్ గారి హైదరాబాది దిల్ సే హలీం సెంటర్ ఓపెనింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మాజీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె.రాజు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్,కార్పొరేటర్లు ఉరుకూటి నారాయణరావు,కె.అనిల్ కుమార్ రాజు,జానకి రామ్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటు తో ఇద్దరు సిఐలు మృతి

ఏపీలోని నెల్లూరు విశాఖ జిల్లాలో విషాద ఘటన జరిగింది. ఆత్మకూరు సీఐ నాగేశ్వరరావు (46) గుండెపోటుతో కన్నుమూశారు. ఇంట్లోనే సోమవారం కుప్పకూలి చనిపోయారు. మరోవైపు విశాఖపట్నం లోనూ ఇదే తరహా ఘటన జరిగింది. సీబీఐ ఇన్స్పెక్టర్ ఎస్. వెంకట శ్రీరామ్ శర్మ గుండెపోటుతో మృతి చెందారు. బ్యాడ్మింటన్ ఆడుతూ అకస్మాత్తుగా ఆయన కుప్పకూలారు. ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు వెల్లడించారు.

## జి-20 కి భద్రతా ఏర్పాట్లపై సమావేశం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈ నెల మార్చి 28,29,30 వ తేదీలలో నగరంలో ప్రతిష్టాత్మకముగా జరగనున్న జి-20 అంతర్జాతీయ సదస్సు సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ సిహెచ్. శ్రీకాంత్ ఐ.పీ.ఎస్., గారి ఆధ్వర్యంలో నగర పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ నందు పలు శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.

ప్రతిష్టాత్మకముగా జరగనున్న జి-20 అంతర్జాతీయ సదస్సుకు వచ్చే విదేశీ ప్రతినిధుల షెడ్యూల్లు, రూట్ మ్యాప్ వివరాలు వంటి పలు అంశాలను చర్చించారు.

ఈ సమావేశానికి నేవీ, రెవెన్యూ, జి.వీ.ఎం.సి, మెరైన్ పోలీస్, కోస్ట్ గార్డు, ఐ.బి, ఇంటలిజెన్స్, టూరిజం, హెల్త్ డిపార్ట్మెంట్, ఎయిర్పోర్ట్ అథారిటీ, సి.ఐ.ఎస్.ఎఫ్, ఎస్.ఐ.బి, ఫైర్ డిపార్ట్మెంట్, ఎయిర్ పోర్టు ఇమ్మిగ్రేషన్, ప్రముఖ హోటళ్ల భద్రతా అధికారులు, ఏ.పి.ఈ.పి.డి.సి.ఎల్ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొనడం జరిగినది.

## వివేకానందరెడ్డి హత్యకేసు దర్యాప్తు ఆలస్యంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం

**న్యూఢిల్లీ:** తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం సృష్టించిన మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసు దర్యాప్తు ఆలస్యంపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వివేకా హత్య కేసు విచారణ ఎంతవరకు వచ్చిందో చెప్పాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. విచారణపై తాజా పరిస్థితిపై నివేదికను సీల్డ్ కవర్లో కోర్టుకు సమర్పించాలని సీబీఐని న్యాయస్థానం ఆదేశించింది. అసలు ఇన్నిరోజులుగా వివేకా హత్య కేసు దర్యాప్తు ఎందుకు పూర్తి చేయడం లేదని సీబీఐపై సుప్రీంకోర్టు ప్రశ్నల వర్షం కురిపించింది. దర్యాప్తు అధికారి ఎందుకు విచారణను జాప్యం చేస్తున్నారని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. విచారణ త్వరగా ముగించలేకపోతే వేరే దర్యాప్తు అధికారిని ఎందుకు నియమించకూడదో చెప్పాలని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. దర్యాప్తు అధికారి సమర్థవంతుడు కాకపోతే ఆయన స్థానంలో వేరొకరిని నియమించడంపై సీబీఐ డైరక్టర్ అభిప్రాయం అడిగి చెప్పాలని సీబీఐ తరపు న్యాయవాది నటరాజన్ను న్యాయస్థానం ఆదేశించింది.

**సుప్రీంలో పిటిషన్..!**

కాగా.. వివేకానందరెడ్డి హత్య కేసు నిందితుడు శివశంకర్రెడ్డి భార్య తులశమ్మ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం విదితమే. ఈ కేసులో దర్యాప్తు అధికారి రాంసింగ్ విచారణను జాప్యం చేస్తున్నందున మార్చాలని పిటిషన్లో ఆమె కోరారు. దర్యాప్తు అధికారి సక్రమంగానే విచారణ చేస్తున్నారని సీబీఐ తరపు న్యాయవాది కోర్టుకు వివరించారు. అనంతరం కేసు విచారణను ధర్మాసనం సోమవారానికి వాయిదా వేసింది. గతంలో రాంసింగ్పై వివేకా హత్య కేసులో నిందితులు కేసు పెట్టారు. ఈ పిటిషన్ను ఏపీ హైకోర్టు కొట్టేసింది.

**వివేకా కేసులో కీలక పరిణామం..!**

ఇదిలా ఉంటే.. తెలంగాణ హైకోర్టులో వైఎస్ భాస్కర్రెడ్డిపిటిషన్వేశారు. వివేక హత్య కేసులో ఏ-4 దస్తగిరిని అప్రూవర్?గా ప్రకటించడాన్ని సవాలు చేస్తూ భాస్కర్ రెడ్డి పిటిషన్ వేశారు. దస్తగిరి స్టేట్మెంట్ ఆధారంగానే అవినాష్ రెడ్డిభాస్కర్ రెడ్డిలను సీబీఐ విచారించింది. కాగా.. దస్తగిరిని అప్రూవర్?గా ప్రకటించడాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ భాస్కర్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్ లో..'దస్తగిరి స్టేట్మెంట్ ఆధారంగా మమ్మల్ని నేరంలోకి నెట్టడం సమంజసం కాదు. సీబీఐ చెప్పినట్లుగా దస్తగిరి స్టేట్మెంట్ ఇస్తున్నారు. వివేకా హత్య కేసులో దస్తగిరి కీలక పాత్ర పోషించాడు. కీలక పాత్ర పోషించిన దస్తగిరి కి బెయిల్ ఇవ్వటం సరికాదు. వివేక హత్య కేసులో కీలకంగా ఉన్న ఆయుధాన్ని కొనుగోలు చేసింది దస్తగిరినే.. బెయిల్ సమయంలోను సీబీఐ సహకరించింది. దస్తగిరిపై ఉన్న ఆధారాలను కింది కోర్టు పట్టించుకోలేదు. దస్తగిరికి ఇచ్చిన బెయిల్?ను రద్దు చేయాలి' అని పిటిషన్లో భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు.

# అంగన్వాడీలపై పోలీస్ నిర్భంధం ఆపాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అంగన్ వాడీలకు తెలంగాణా కన్నా అదనంగా వేతనాలు పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ ఇవ్వాలని, ఫేస్ యాప్ రద్దు చెయ్యాలని, అంగన్వాడీలు మార్చి 20 చలో విజయవాడ కార్యక్రమాన్ని పిలపు ఇస్తే వారిని ఎక్కడిక్కడ అరెస్టులు చేసి, పోలీసులు నిర్భదించడాన్ని సిఐటియు విశాఖజిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. పోలీసులు అక్రమ అరెస్టులను ఖండిస్తూ సిఐటియు విశాఖజిల్లా కమటీ ఆద్వర్యంలో జగదాంబ సిఐటియు ఆఫీస్ నుండి వాచ్హౌస్ వరకు ప్రదర్శన మరియు రాస్తారోకో నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కె ఎస్వి. కుమార్, పి.మణి మాట్లాడుతూ జగన్ మోహన్రెడ్డి ప్రభుత్వం అంగన్వాడీల ఉద్యమంపై తీవ్ర నిర్భందాన్ని ప్రయోగించడాన్ని ప్రతిఒక్కరు తీవ్రంగా ఖండిరచాలనాన్నరు. అడుగడుగున గృహనిర్భంధాలు, అరెస్టులు చేయడం అన్యాయం అన్నారు. రాజ్యాంగం ఇచ్చిన నిరసన తెలియజేసే హక్కును కాలారాస్తున్నారని, టీచర్లులను, ఆయాలను భయ బ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. అయినప్పటికీ అంగన్ వాడీల పోరాటం ఆపేది లేదని తెలియజేసారు. అరెస్టులతో, నిర్భందాలతో ఉద్యమాలను ఆపలేరని హెచ్చరించారు. గతంలో ఇచ్చిన హామీలను పరిష్కరించాలని, న్యాయమైన సమస్యలు పరిష్కరించే వరకు పోరాడుతామని హెచ్చరించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆంగన్వాడీలకు సకాలంలో వేతనాలు, బిల్లులు చెల్లించడంలేదు. తెలంగాణా కన్నా అదనంగా రూ.1000/-లు వేతనాలు పెంచుతామని హామి ఇచ్చారు. 2021 నుండీ వర్కర్లకు రూ.13,650, హెల్పర్లకు, మినీలకు రూ.7,800/- ఇస్తున్నారు. తెలంగాణా కన్నా అదనంగా వేతనాలు పెంచుతానన్న ముఖ్యమంత్రిగారి హామి నీటి మీద వ్రాతగా మిగిలింది. అంగన్వాడీలకు గ్రాట్యూటి అమలు చేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ను అమలుచేయాలని కోరినా రాష్ట్రప్రభుత్వం స్పందించడంలేదు. సెంటర్ల నిర్వహణకు పెట్టుబడులు పెట్టాల్సిన పరిస్థితికి అంగన్వాడీలు నెట్టబడ్డారు. రకరకాల యాప్ లు తెచ్చి పనిభారం పెంచారు. పుండుమీద కారం చల్లినట్టు ప్రస్తుతం ఫేస్యాప్ అమలు చెయ్యాలని అధికారులు ఒత్తిడిచేస్తున్నారు. సమస్యల పరిష్కారం చెయ్యాలని ప్రాజెక్టు, జిల్లాలలో అంగన్వాడీలు ఆందోళన చేసినా ప్రభుత్వంలో ఏ మాత్రం చలనం రాలేదు. అందుకే బడ్జెట్ సమావేశాల సందర్భంగా మార్చి 20 వ తేదీన విజయవాడ అలంకార్ సెంటర్లో ధర్నా చేయాలని రాష్ట్ర కమిటి పిలుపునిచ్చిందన్నారు. దీనిని భగ్నం చేయడం కోసం అడుగడుగున ప్రభుత్వం పోలీస్తో నిర్భందించిదన్నారు. అంగన్వాడీల న్యాయమైన క్రింది సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పెద్దఎత్తున పోరాడుతామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బి.జగన్, జి.అప్పలరాజు, కె.కుమార్మంగళం, ఎం.సుబ్బారావుతో పాటు అంగన్ వాడీ యూనియన్ నాయకులు సుజాత, శ్రీదేవి, రమా, నూకలమ్మ, శ్రావణి, సంతోష్కుమార్, భవాని, దుర్గాలతో పాటు పెద్ద ఎత్తున అంగన్ వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలి. అంగన్వాడీలకు ఫేస్ యాప్ రద్దు చెయ్యాలి పర్యవేక్షణ పేరుతో వేధింపులు ఆపాలి. వైఎస్సార్ సంపూర్ణ



పోషణ మెనూ చార్జీలు పెంచాలి గ్యాసును ప్రభుత్వమే సరఫరా చెయ్యాలి 2017 నుండి పెండిరగ్లో ఉన్న టిఎ బిల్లులు వెంటనే ఇవ్వాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూట్ ఇవ్వాలి రిట్కైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలు ఇవ్వాలి వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలి. సీనియారిటీ ప్రకారం వేతనాలు ఇవ్వాలి సూపర్ వైజర్ పోస్టులకు వయోపరిమితి తొలగించాలి. హెల్పర్ల ప్రమోషన్లకు వయోపరిమితి 50 సం లకు పెంచాలి ప్రమోషన్లో రాజకీయ జోక్యం అరికట్టాలి. 300 జనాబా దాటిన మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలి వర్కర్లతో సమానంగా వేతనాలు ఇవ్వాలి మినీ సెంటర్లోని వర్కర్లను మెయిన్ వర్కర్లుగా తీసుకోవాలి అదనంగా హెల్పర్న నియమించాలి. లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేయాలి ఆయిల్ కందిపప్పు క్వాంటిటీ పెంచాలి అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలి అంగన్ వాడీలకు జాబ్ క్యాలండర్ నిర్ణయించాలి మధ్యాహ్నం 1.00 గం లోపు కేంద్రాలను విజిట్ చెయ్యరాదు . వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలి. సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి భీమా అమలుచెయ్యాలి. ర్యాలీలు సభలను నిషేదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నెం 1ని రద్దుచెయ్యాలి.

# తెదేపా శాసనసభ్యులపై దాడికి కొణతాల ఆవేదన

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రోత్సాహంతో నిండు శాసనసభలో తెలుగుదేశం శాసనసభ్యులపై బాల వీరాంజనేయ స్వామి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి పై వైసీపీ ఎమ్మెల్యే సుధాకర్ బాబు, వెల్లంపల్లి శ్రీనివాసరావు ఇరువురి సభ్యులు దాడి చేసి అవమాన పరిచిన విషయం శాసనసభలో చీకటి రోజుగా గుర్తుండి పోతుందని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చరిత్రహీనుడిగా రికార్డులకు ఎక్కుతారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావువైసీపీ ఎమ్మెల్యేల తీరును తీవ్రంగా ఖండించారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు తీర్పును జీర్ణించుకోలేక శాసనసభలో గతంలో మాదిరిగానే రౌడీయిజం తో దౌర్జన్యానికి పాల్పడ్డారని శాసనసభలో సభ్యుల హక్కుల కోసం ప్రజాస్వామ్యంలో చట్టసభకు ఉన్న హక్కుల ప్రకారం స్పీకర్ పోడియం లో నిరసన తెలియజేయడం సాధారణమైన విషయం అయినప్పటికీ ఎన్నికల్లో ఓడిపోయిన విషయం వారు మదిలో ఉండడంతో అది తెలుగుదేశం సభ్యులు గెలవడంతో ముఖ్యమంత్రికి పిచ్చి వచ్చినట్లుగా వ్యవహరించారని వెంకటరావు మండిపడ్డారు. ఇక రాష్ట్రములో ఉన్న బడుగు బలహీన వర్గాలు ఎస్సీ ఎస్టీలు తమ ఓటర్లుగా వారిని మేము కొనేశాం మా ఓట్లకు ఇప్పుడు ఎన్నికలు జరగలేదు అనే భావంతో సకల శాఖామంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పడం ఉట్టికేగనమ్మ స్వర్గానికి ఎగినట్టుగా ఉందని వెంకటరావు వ్యాఖ్యానించారు. సంక్షేమ పథకాలు వైసీపీ ప్రభుత్వం వచ్చా కె అమలు చేస్తున్నామని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందని పేదలకు సంక్షేమ పథకాలు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అమలు చేయగా ఆ పథకాలనే పేర్లు మార్చి ఇప్పుడు నవరత్నాలుగా ఇస్తున్నారని దానికి బిల్డప్ ఇస్తూ ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారన్నారు . బడ్జెట్లో ముఖ్యమంత్రి పర్యటనకు 525 కోట్లు కేటాయించుకున్నారని ముఖ్యమంత్రి పదవి ప్రజా సమస్యలు తెలుసుకోవడం వాటిని పరిష్కరించడం కోసం ప్రజల మధ్యనే ఉండే విధంగా గత ముఖ్యమంత్రిలు వ్యవహరించారని ఇప్పుడు జగన్ మాత్రం 5 నుండి 20 కిలోమీటర్లు దూరం ఉన్న సభలకు సమావేశాలకు హెలికాప్టర్ ను వినియోగిస్తూ రహదారి పొడవునా ఉన్న షాపులు మూసివేయడం స్కూళ్లకు సెలవులు ప్రకటించడం ఈ ప్రభుత్వం పోలీసులును అడ్డం పెట్టుకొని దుర్మార్గమైన చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు . ఇప్పటికే వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను పన్నుల భారాన్ని భరించలేకుండా ఉన్నారని వాటికి అనుగుణంగానే ఉపాధ్యాయులు ఉద్యోగులు నిరుద్యోగులు పట్టభద్రులు అన్ని వర్గాల చెందినవారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజా తీర్పు ఇచ్చారని అన్నారు. వైసిపి ప్రభుత్వం సమీక్ష చేసుకొని తప్పులు సరిదిద్దుకోవడానికి ప్రయత్నం చేయాలే తప్ప గెలిచింది తెలుగుదేశం ఎమ్మెల్సీలు కాబట్టి జీర్ణించుకోలేక



తెలుగుదేశం శాసనసభ్యులపై దాడి చేయడం దుర్మార్గమైన చర్యని వెంకటరావు మండిపడ్డారు. 10 సంవత్సరాల క్రితం పుట్టిన వైసీపీ చర్యలను ప్రజలు భరించలేని పరిస్థితుల్లో ఉన్నారని పేదవాడి ఆకలి బాధలోంచి వచ్చిన తెలుగుదేశం పార్టీ 40 సంవత్సరాలుగా అధికార ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ ప్రజలకు అండగా ఉంటూ రాష్ట్ర అభివృద్ధి చేసి ప్రజల మన్నలతో 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు శక్తి వంచన లేకుండా కృషి చేశారని జగన్ అబద్ధపు మాటలు నమ్మి ప్రజలు ఒక అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తూ అభివృద్ధి లేక ఉద్యోగాలు లేక బాధలు పడుతున్న ప్రజలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది అని ఉద్దేశంతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయాన్ని చేకూర్చారని వెంకటరావు అన్నారు.

## జీ.ఓ నెంబర్ 3 మరియు ఆశ్రమ పాఠశాల హెల్త్ వాలంటీర్ల సమస్యలు



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** అరకు వెళ్లి నియోజకవర్గం న్యూస్ తేదీ 20.03.2023న భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఎస్సీ. ఎస్టీ. బీసీ. మరియు మైనారిటీ. కాంగ్రెస్ పార్టీ జాతీయ సమన్వయకర్త గౌరవనీయులు కొప్పుల రాజు గారికి మరియు ఆల్ ఇండియా ఆదివాసి కాంగ్రెస్ పార్టీ చైర్మన్ గౌరవనీయులు శివాజీ రావు మోగే దృష్టికి ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు గిరిజన ప్రాంతంలో గిరిజన నిరుద్యోగులకు గిరిజన ఉద్యోగులకు 100% రిజర్వేషన్ కల్పించినటువంటి జి.ఓ ఎంఎస్ నెంబర్ 3ను గౌరవ సుప్రీంకోర్టు. రద్దుచేసి సుమారు నాలుగు సంవత్సరం గడుస్తున్నప్పటికీ గిరిజనుల కోసం బిజెపి పార్టీ గానీ ఆంధ్రప్రదేశ్ వైసీపీ పార్టీ గానీ దీని మీద దృష్టి పెట్టట్లేదు అదేవిధంగా గిరిజన ఆశ్రమ పాఠశాలలో గిరిజన విద్యార్థుల ఆరోగ్యం కోసం సుమారు 25 సంవత్సరాల పైబడి ఆశ్రమ పాఠశాలలో హెల్త్ వాలంటీర్లుగా విధులు నిర్వహిస్తున్నటువంటి హెల్త్ వాలంటీర్ను తొలగించి గిరిజన విద్యార్థులకు శిశు మరణాలకు కారణమైంది వైసిపి రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు విద్య వైద్యము అందించడంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు విఫలమైంది ఈ సమస్యను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి గిరిజన హక్కులు చట్టబద్ధత కల్పించాలని కాంగ్రెస్ పార్టీ కేంద్ర కమిటీకి. హెల్త్ వాలంటరీ రెవెన్యూ వాల్ చేయడానికి కాంగ్రెస్ పార్టీ తరపున పార్లమెంట్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీలతో ప్రశ్నించి దృష్టి సారించి సమస్య పరిష్కరించాలని కోరారు ఈ సమస్యలు పరిష్కారం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుంది సమస్యలు పరిష్కారం అవడానికి మా వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్టి విభాగం చైర్మన్ మరియు అరకు వ్యాలీ నియోజకవర్గ ఇన్చార్జి పి శాంతకుమారి కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకులు పి చిన్న స్వామి పి ధనలక్ష్మి పాల్గొన్నారు అరకు వ్యాలీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇన్చార్జి జంపరంగి వెంకట బాబు న్యూఢిల్లీ నుండి అందిన సమాచారాన్ని మీడియా మిత్రులకు తెలియజేశారు.

## నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య ఏర్పాట్లను పర్యవేక్షించిన మాజీ మంత్రి దాడి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతర సందర్భంగా ఆలయంలో జరుగుతున్న ఏర్పాట్లను వైయస్సార్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దాడి వీరభద్ర రావు ఆదివారం రాత్రి పర్యవేక్షించారు. అమ్మవారి ముందుగా మంత్రి వీరభద్రరావు దర్శించు కున్నారు. ఈ సందర్భంగా వీరభద్రరావు మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని అధికారులకు తెలిపారు. చలువ పందిళ్లను క్యూ లైన్ల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ సిహెచ్ చంద్రశేఖర్, వైసిపి నేత దాడి జైవీర్ అధికారులు అమ్మవారి మాలధారణ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సి.ఇ.ఎల్.టీకీ నాగ జ్యోతి ఎంపిక

**రావికమతం, (విశాఖ సమాచారమ్):** దక్షిణ భారతదేశంలోని ప్రతిష్టాత్మకమైన (రీజినల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్) వారు 13-2-23 నుంచి 14-3-23 వరకు జ్ఞాన భారతి క్యాంపస్, బెంగుళూరు యూనివర్సిటీ, బెంగళూరు యందు 30 రోజులు

సి.ఇ.ఎల్.టి (సర్టిఫికేట్ కోర్సు ఇన్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్) కోర్సును నిర్వహించడం జరిగింది. ఇక్కడ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక,తమిళనాడు,కేరళ, పాండిచ్చేరి వంటి వివిధ దక్షిణ భారత రాష్ట్రాల నుంచి ప్రతి సంవత్సరం నిష్ణాతులైన ఉపాధ్యాయులను కొంతమందిని ఎంపిక చేసి వారికి లాంగ్వేజ్ టీచింగ్ యందు ప్రత్యేక శిక్షణ కోర్సు నిర్వహించడం జరుగుతుంది. ఈ సంవత్సరం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి అనకాపల్లి జిల్లాకు చెందిన శ్రీమతి పి.వి.ఎం. నాగజ్యోతి ఈ కోర్సుకి ఎంపిక కావడం జరిగింది. ఈమె ఈ 30 రోజులు కోర్సును దిగ్విజయంగా పూర్తి చేసుకుని బెంగళూరు నుండి తిరిగి రావడం జరిగింది. ఆంగ్ల భాషలో



పట్టును, బోధనలో మెలకువలను , ఆంగ్లభాష ఉచ్చారణ నైపుణ్యాలను ఈ కోర్స్ ద్వారా ఈమె అవపోసన పట్టడం జరిగింది. లాంగ్వేజ్ గేమ్స్, స్టోరీ నెరేషన్, డైలాగ్ డెలివరీ, రీడింగ్ లాగ్ లలో ప్రత్యేక నైపుణ్యం కనపరిచారు. "ఫొనిటిక్స్" పై ప్రత్యేక సాధన చేసి లాంగ్వేజ్ లాబ్ లో నిర్వహించే పరీక్షల్లో శ్రీమతి నాగజ్యోతి గారు క్లియర్ ప్రొనౌన్సియేషన్-1, క్లియర్ ప్రొనౌన్సియేషన్-2 కోర్స్ లను 97% మరియు 98% సాధించి విజయ దుందుభి మోగించి, అక్కడి ప్రొఫెసర్ల మన్ననలను అందుకోవడం జరిగింది. జ్యోతి గారి ఇటువంటి మరెన్నో విజయ శిఖరాలను అందుకోవాలని వారి కుటుంబ సభ్యులు, పాఠశాల సిబ్బంది, గ్రామ ప్రజలు ప్రత్యేకంగా ఆశీర్వదిస్తూ అభినందించారు. ఈ కోర్స్ డైరెక్టర్ డా.సుమంగళ మేడం గారు, కోఆర్డినేటర్స్ డాక్టర్ రవి నారాయణ గారు, డాక్టర్ ఉజ్మా రాహీల్ మేడం వ్యవహరించడం జరిగింది.శ్రీమతి

నాగజ్యోతి మాట్లాడుతూ ఈ కోర్స్ లో నేర్చుకున్న ఎన్నో విషయాలు భవిష్యత్తు లో తన పాఠశాల విద్యార్థులలోను పెంపొందిస్తానని తెలియచేసారు.

# మాత, శిశు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** మండలంలో బలిజిపేట మరియు అరసాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డి ఐ ఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు సందర్శించారు. ఈ మేరకు ఆయన రోగుల ఆరోగ్య తనిఖీల నిర్వహణ రికార్డులను, రక్త పరీక్షలు, మందులు , డెలివరీకి మొదలగు రికార్డులను పరిశీలించి వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. వీటిని ఎప్పటికప్పుడు ఆన్లైన్ నమోదు చేయాలని అన్నారు. రోగులు ఆసుపత్రికి వచ్చిన దగ్గరనుంచి తిరిగి వెళ్ళే వరకూ వారికి ఆసుపత్రిలో కల్పించబడిన మౌలిక సదుపాయాలు, అందజేస్తున్న ఆరోగ్య సేవలను పరిశీలించారు. త్రాగు నీరు, వెయిటింగ్ హాల్ , వార్డు , డెలివరీ రూమ్ , ల్యాబ్ , టాయిలెట్ల పనితీరు , మందులు మరియు వ్యాక్సిన్ నిల్వలను పరిశీలించి వీటి నిర్వహణలో సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన సూచించారు.

ఆసుపత్రి లో ప్రసవాలు జరిగేలా గర్భిణిలను ప్రోత్సహించాలని, అందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టాలని , మాతా శిశు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపి వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రతి ఆరోగ్య కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో నిర్వహించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని డిఐఒ జగన్మోహనరావు ఈ సందర్భంగా సూచించారు.

అనంతరం ఆయన వెంగాపురంలో నిర్వహించిన వై ఎస్ ఆర్ కంటివెలుగు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అప్తాల్మిక్ ఆఫీసర్ సునీత అవ్వ తాత కంటి వెలుగు కార్యక్రమంలో పలువురికి తనిఖీలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ యు.మహిపాల్ , జి. శశిధర్ , సూపర్వైజర్స్ చంద్రావతి, సత్యవతి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజ్ఞ వికాసం పరీక్ష విద్యార్థులకు పురస్కారాలు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** చదువును ఆస్వాదించాలని, విద్యార్థులందరూ ఇష్టపడి చదవాలని పార్వతీపురం మన్యం జిల్లా కలక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. ఫిబ్రవరి 26 న ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రజ్ఞ వికాసం పరీక్షలో జిల్లా మొదటి స్థానాలలో నిలిచిన విద్యార్థులకు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో, జిల్లా కలక్టర్, యుటిఎఫ్ రాష్ట్ర, జిల్లా కార్యదర్శులు ఎస్. మురళీమోహన్, కె.భాస్కరరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష్య కార్యదర్శులు డి.పండు, పి. రాజశేఖర్ చేతుల మీదుగా నగదు పురస్కారాలు, ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ మెమోంటోలు అందించారు. ఈ ప్రజ్ఞ వికాసంలో జిల్లా వ్యాప్తంగా సుమారుగా ఐదు వేల మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. వీరిలో 98 మార్కులతో ప్రథమ విజేతగా నిలిచిన సాలూరులో గల దీప్తి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థి సిహెచ్ అమృతవర్షిణి ఐదు వేల నగదు, 97 మార్కులతో ద్వితీయ విజేతగా నిలిచిన పార్వతీపురం పట్టణంలో గల కొత్త పోలమ్మ ప్రభుత్వ ( కెపిఎం ) పాఠశాల విద్యార్థి జంగం గాయత్రీకి మూడు వేల నగదు, 91 మార్కులతో తృతీయ విజేతగా నిలిచిన గుమ్మలక్ష్మీపురంలో గల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి మణికంఠకు రెండు వేల నగదు పురస్కారం అందించారు. అలాగే పార్వతీపురం పట్టణ పరిధిలో మొదటి మూడు స్థానాలలో నిలిచిన కె.వి.తేజస్వీని డి.వి.ఎం.ఎం హై స్కూల్ 90, ఆర్. అనూష టి.ఆర్.ఎం.ఎం గర్ల్స్ హై స్కూల్ 88, టి. యోగేంద్ర, శ్రీకృష్ణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 85, అలాగే పార్వతీపురం రూరల్ పరిధిలో మొదటి మూడు స్థానాలో నిలిచిన హెచ్. నాయుడు జడ్పి హై స్కూల్ 82, శరత్ కుమార్ జిల్లా పరిషత్ హై స్కూల్ 72, బి. నీలమ్మ, తాళ్లబురిడి జడ్పి హై స్కూల్ 59 మార్కులతో విజేతలుగా నిలిచినవారికి ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ లోగోలతో కూడిన మెమోంటోలు, సాహిత్యాని పెంచే పుస్తకాలను అందించారు. ఎటువంటి భయాందోళనలకు, ఒత్తిలకు గురి కాకుండా బాగా చదివి, పరీక్షలో మంచి ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు హెచ్. సింహాచలం, కె. భాస్కరావు మరియు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 'హ్యూమన్ రైట్స్' అనకాపల్లి జిల్లా అధ్యక్షుడిగా కోరిబిల్లి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఎన్ హెచ్ఆర్పిఎఫ్ హ్యూమన్ రైట్స్ సంస్థ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడిగా కోరిబిల్లి పరమేశ్వర జగన్నాథరావు ( పరి )ని నియమిస్తూ ఎన్ హెచ్ ఆర్ పి ఎఫ్ చైర్మన్, సీఈఓ రామచంద్ర రావు సోమవారం ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గ నియమించబడిన కోరిబిల్లి పరి మాట్లాడుతూ ఎన్ హెచ్ ఆర్ పి ఎఫ్ హ్యూమన్ రైట్స్ అనకాపల్లి టౌన్ కార్యదర్శి పదవిలో ఉన్న నన్ను జిల్లా అధ్యక్షులుగా నాపై నమ్మకం ఉంచి మరింత బాధ్యత పెంచినందుకు ముందుగా మా ఎన్ హెచ్ ఆర్ పి ఎఫ్ చైర్మన్, సీఈఓ రామచంద్ర రావు కి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చైర్మన్ మురళి కి,పారిపల్లి రామారావు గారు ఎస్సి, ఎస్టీ జాతీయ ఇన్చార్జ్ ఎన్ హెచ్ ఆర్ పి ఎఫ్,

రేబాక మధుబాబు డీవీఎంసీ మెంబర్అనకాపల్లి జిల్లా, ఎన్ హెచ్ ఆర్ పి ఎఫ్ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కోఆర్డినేటర్, సభ్యులులకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని అన్నారు. ప్రజల్లోకి మరింతగా ఈ సంస్థను ముందుకు తీసుకువెళ్తానని, ప్రతి ఒక్కరితో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తానని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నానని, నిజాయితీగా, నిబద్ధతగా మానవ హక్కులను కాపాడుతూ, ప్రతి ఒక్కరికి మానవ హక్కులపై అవగాహన కల్పిస్తూ ముందుకు వెళ్తానని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నానని ఎన్ హెచ్ ఆర్ పి ఎఫ్ జిల్లా అధ్యక్షులు కోరిబిల్లి పరమేశ్వర జగన్నాథరావు ( పరి ) అన్నారు.

# ఆధ్యాత్మిక సాధనతో మానసిక శాంతి



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** నేటి యాంత్రిక జీవితంతో మనుగడ సాగిస్తున్న మానవాళికి పరిపూర్ణ మానసిక శాంతి లభించాలంటే ఆధ్యాత్మిక సాధన తుది మార్గమని ఆనంద మార్గ సీనియర్ ఆచార్య జ్యోతి ప్రకాష్ ఆనంద్ అవధూత అన్నారు. ఇందిరా గాంధీ నగర్ లో ఈ నెల 16వ తేదీన ప్రారంభమైన జాతీయ ఆధ్యాత్మిక సాధన సదస్సు ఆదివారం ముగుస్తున్న సందర్భంగా ఏర్పాటు అయిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనంద మార్గ వ్యవస్థాపకులు స్వర్గీయ పిఆర్ సర్కార్ మానవ సమాజానికి అందించిన శివ అష్టాచరి మంత్రం ఆధ్యాత్మిక ఎదుగుదలకు ఎంతగానో దోహదపడుతుందని ఉద్బోధించారు. కేవలం సాధన ఒక్కటే ఆధ్యాత్మిక సంపూర్ణ ఎదుగుదలకు దోహదపడదని, సాధన తో పాటు సామాజిక సేవ కూడా చేయడం అవసరమని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా ఈ ఆశ్రమంలో అనాథ శరణాలయం నిర్వహిస్తున్నామన్నారు. సీనియర్ ఆచార్య పరమేశ్వర ఆనంద్ అవధూత మాట్లాడుతూ ఆనంద మార్గం అష్టాంగ యోగ సాధన చేస్తున్నవారికి సాధనలో మరికొన్ని మెలకువలను ఈ శిబిరంలో నేర్పించామన్నారు. ఈ సాధన శిబిరంలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన 50 మంది సన్యాసులు, సన్యాసినులు, 150 మంది ఆనంద్ మార్గ సభ్యులు 16వ తేదీ నుండి 19వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం పాత డైరీ ఫారం పరిసర ప్రాంతాల్లో నగర సంకీర్తన నిర్వహించారు. అదేవిధంగా ప్రతిరోజు ఉదయం మధ్యాహ్నం సాయంత్రం' బాబా నామ్ కేవలం 'అష్టాక్షరి మంత్ర జపం భజన కార్యక్రమం, సామూహిక ధ్యానం జరిపారు. ఆదివారం శిబిరం ముగుస్తున్న సందర్భంగా అన్నదాన కార్యక్రమం, పేదలకు దుప్పట్లు పంపిణీ ఆనంద మార్గ విశాఖ యూనిట్ ఆచార్య సౌమ్యానంద అవధూత , ఆచార్య సుబ్రతానంద అవధూత, ఆచార్య ఇష్ట ప్రేమ ఆనందవధూత ఆధ్వర్యంలో జరిగాయి.ఆచార్య అనిమిష ఆనంద్ అవధూత, సన్యాసిని శుచిలేక ఆనంద్ అవధూత, తో పాటు అధిక సంఖ్యలో సీనియర్ ఆచార్యులు కూడా పాల్గొన్నారు..

# వైద్యశాస్త్రంలో నూతన పోకడలు ఆవిష్కరణ



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** వైద్యశాస్త్రంలో నూతన పోకడలు చోటుచేసుకుంటున్నాయని, వాటి అధ్యయనానికి సదస్సులు దోహదం చేస్తాయని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు డా.శరత్ అగర్వాల్ పేర్కొన్నారు. స్థానిక రంగారాయ వైద్య కళాశాల ఆడిటోరియంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రీజినల్ అకడమిక్ సదస్సు ఆదివారం విజయవంతంగా ముగిసింది.

ఈ ఐఎమ్ఏ ఆంధ్రప్రదేశ్ జోన్-1 యొక్క సమావేశంలో రెండు తెలుగు రాష్ట్రాల నుండి ప్రముఖ వైద్యులు మరియు అనుభవజ్ఞులైన నిపుణులు పాల్గొనడం జరిగింది. కాన్ఫరెన్స్ మెడిసిన్, సర్జరీ, ప్రసూతి %ఠ% గైనకాలజీ, రేడియాలజీ మొదలైన అంశాల దిశగా చర్చించడం జరిగింది. ఈ సమావేశానికి ప్రముఖ స్పీకర్ పద్మశ్రీ మరియు పద్మవిభూషణ్ గ్రహీత డా. నాగేశ్వరరెడ్డి,డా. ప్రవీణ్,డా.ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం మాజీ వైస్చాన్సిలర్ డా.ఐ వి. రావు, వంటి సీనియర్ వైద్యులు హాజరయ్యారు. కాన్ఫరెన్స్ చైర్మన్ డా. గురుప్రసాద్, కాన్ఫరెన్స్ సెక్రటరీ డా. జవహర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రయివేటు వైద్యుల సంక్షేమం కొరకు దేశ వ్యాప్తంగా దాదాపు 17వేల అసోసియేషన్లతో నాలుగు లక్షల సభ్యులతో ఐఎమ్ఏ పనిచేస్తోందన్నారు. వైద్యులపై దాడులు నియంత్రించేందుకు కొత్తచట్టాలు రావాల్సిన అవసరం ఉందని అన్నారు.ఆసుపత్రుల మనుగడ కోసం ఆరోగ్యశ్రీ బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా.వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ బాబ్జి,ఐఎమ్ఏ నేషనల్ ప్రెసిడెంట్ డా. శరద్ కుమార్ అగర్వాల్,రాష్ట్ర అధ్యక్షుడు డా.జి. రవి కృష్ణ రంగరాయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరసింహం, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ హేమలత, ఐఎమ్ఏ కాకినాడ శాఖ అధ్యక్షుడు డా.మోకా పవన్ కుమార్, సెక్రటరీ డా. చిట్ల కిరణ్,జాతీయ ఎగ్జిక్యూటివ్ మెంబర్ డా.జిఎస్. మూర్తి, ఫైనాన్స్ సెక్రటరీ డా. రామకృష్ణ, కాకినాడ ఐఎమ్ఏ సభ్యులు పాల్గొన్నారు.

# ఆంధ్ర రాష్ట్ర తొలి శాసన సభాపతి నల్లపాటి వెంకటరామయ్య జయంతి (మార్చి 19)

నల్లపాటి వెంకటరామయ్య న్యాయవాది, రాజకీయవేత్త, ఆంధ్రరాష్ట్ర తొలి శాసన సభాపతి.. అయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నరసరావుపేట సమీపంలోని జొన్నలగడ్డ గ్రామంలో అంకమ్మ, కోటమ్మ దంపతులకు 1901, మార్చి 19 న జన్మించారు . నరసరావుపేటలో ఎస్ ఎస్ యల్ సి, గుంటూరులో ఇంటర్ పూర్తి చేశారు . మద్రాసులోని పచ్చయప్ప కళాశాలలో బిఏ పట్టభద్రులయ్యారు . వినుకొండ రెవెన్యూ ఆఫీసులో గుమాస్తాగా చేరి బ్రిటిష్ వారి కొలువులో ఇమడలేక ఉద్యోగం వదిలివేశారు . తిరిగి మద్రాసు వెళ్ళి న్యాయశాస్త్రం అభ్యసించి న్యాయవాది అయ్యారు . గుంటూరులో న్యాయవాది అన్నవరాజు సీతాపతిరావు వద్ద సహాయకునిగా కొంతకాలం పనిచేసి 1928లో నరసరావుపేటలో న్యాయ వాదిగా కొనసాగారు . పల్నాడు ప్రాంతంలో న్యాయవాదిగా కీర్తి ప్రతిష్టలను పొందారు . 1932లో వెంకటరామయ్య తాలూకా బోర్డు అధ్యక్షునిగా ఎన్నికయ్యారు . ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనేట్ మెంబరుగా నియమితులై విద్యావ్యాప్తికి కృషి చేశారు. 1952లో నరసరావుపేట నియోజకవర్గం నుండి కాసు వెంగళరెడ్డిపై పోటీ చేసి శాసనసభ్యునిగా గెలిచారు . 1953 అక్టోబరు 1న స్పీకర్ పదవికి ఎన్నిక జరగగా కందవల్లి కృషారావుపై వెంకటరామయ్య గెలుపొందారు . వెంకటరామయ్య గెలుపును ముఖ్యమంత్రి ప్రకాశం పంతులు ప్రతిషాత్మ కంగా భావించాడు. తొలి శాసనసభ స్పీకర్ గా వెంకటరామయ్య చరిత్రలో నిలిచిపోయారు. శాసనసభను నిబంధనల మేరకు సజావుగా నడిపించి అన్ని పార్టీల వారి అభిమానాన్ని చూరగొన్నారు . 1955లో కరణం రంగారావుపై ఐక్య కాంగ్రెస్ అభ్యర్థిగా, శాసనసభ్యునిగా గెలిచారు . 1962లో రాజకీయాల నుండి వైదొలగి 1978వరకు న్యాయవాది వృత్తిలో కొనసాగారు . 1929లో నరసరావుపేటలో న్యాయవృత్తి చేపట్టారు .1932లో తాలూకా బోర్డు అధ్యక్షునిగా ఎన్నికయ్యారు . ఆంధ్ర విశ్వకళా పరిషత్ సెనేట్ సభ్యునిగా విశేష సేవలందించారు . 1952లో మొట్టమొదటి సార్వత్రిక ఎన్నికలలో నరసరావుపేట శాసనసభ స్థానంనుండి ఎన్నికయ్యారు .1953 అక్టోబరు 1న ఆంధ్రరాష్ట్రం ఏర్పడి ప్రకాశం ముఖ్యమంత్రిగా నియమితుల య్యారు .1953 నవంబరు 23న వెంకటరామయ్య సభాపతిగా ఎన్నికయ్యాడు.25 సంవత్సరాలు న్యాయవాద వృత్తిలో కొనసాగిన వెంకటరామయ్య శాసనసభను కూడా న్యాయబద్ధంగా నడిపారు .1955 నుండి 1962 వరకు శాసనసభ సభ్యునిగా కొనసాగారు . 1962లో రాజకీయాలనుండి వైదొలగి 1978 వరకూ న్యాయవాద వృత్తి కొనసాగించారు . 1983, జూన్ 28 న స్వగృహంలో మరణించారు .

**డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్**
**9490833108.**




## ఘనంగా తాకాసి వీధి నూకాంబిక అమ్మవారి గరగల ఊరేగింపు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి తాకాశివీధిలో వేం చేసియున్న శ్రీ నూకంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతర మహోత్సవ సందర్భంగా గరగల ఊరేగింపు ఘనంగా జరిగింది.పట్టణ పురివీధుల గుండా పైనుంచి ఆలయానికి ఊరేగింపు చేరుకుంది. ఈ ఊరేగింపులో తోడు పెద్దు సేవ, పులి వేషాలు, లేడీస్ తీన్మార్, న్యూ కాంతార, కోలాటాలు పాల్గొన్నారు. ఆలయం వద్ద అమ్మవారి ఉత్సవమూర్తి విగ్రహానికి, గరగలకు ప్రత్యేక పూజలు చేసిన ఆలయ చైర్మన్ తాకాశి రాజేష్, మాట్లాడుతూ 213 సంవత్సరాల క్రితం పుట్టలో స్వయంభు గా అమ్మవారు వెలి సారని తెలిపారు .సోమవారం సాయంత్రం 6 గంటల నుండి అమ్మవారి జాతర సందర్భంగా తెల్లవారులు ఆలయం తెరిచి ఉంటుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమం.కమిటి సభ్యులు, తాకాశి వీధి పంచాయతి పెద్దలు, తాకాశి సూర్యారావు,తాకాశి కొండలరావు, బేతి ఈశ్వరావు, తాకాశి కృష్ణ, పెద్దలు, తాకాశి నాగేష్, తాకాశి విస్సు, తాకాశి సత్యం దోర, గంగుపొవ్ మహేష్ దోర, కారుకుండి కన్నా, తాకాశి వీధి యూత్, తాకాశి వీధి ప్రజలు, పాల్గొన్నారు.

## స్పందన వినతులు సకాలంలో పరిష్కరించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** స్పందన కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఓ.ఆనంద్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సి.విష్ణు చరణ్, జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకట రావు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు 75 దరఖాస్తులు స్పందన కార్యక్రమంలో అందాయి.

అర్జీలు వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

బొబ్బిలి మండలం మోషే వలస గ్రామానికి చెందిన ఎం.నూకరాజు, గ్రామస్తులు ప్రస్తుతం విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం గోపాలరాయుడుపేట పంచాయితీలోనున్న మోషేవలస గ్రామమును పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం మండలం ఆర్ వెంకంపేట రెవెన్యూలో చేర్చాలని కోరారు.

జియ్యమ్మవలస మండలం వీరబ్రహ్మేంద్రపురం గ్రామానికి చెందిన కే.జ్యోతి, గ్రామస్తులు మా గ్రామానికి కరెంట్ లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కరెంటు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారు.

భామిని మండలం మనము కొండ గ్రామం మేము 20 సంవత్సరాలుగా మనము కొండ గ్రామంలో నివసిస్తున్నాము, సర్వే నంబర్ 57-1 విస్తీర్ణం నకు మొత్తం ఎకరాములు 14.96 సాగు చేసుకుంటున్నాము ఆ భూమికి పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని ఎన్.అన్నయ్య, ఇతరులు వినతి పత్రం అందజేశారు.

పార్వతీపురంలో పోస్ట్ మెట్రిక్ కళాశాల వసతులు లేనందున గిరిజన పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని గిరిజన సంఘాల అధ్యక్షులు కళాశాల పారిశుధ్యం పనులు మరియు ప్రహరీ కట్టుటకు గాను పర్మిషన్ ఇప్పించగలరని డి.సీతారాం,ఇతరులు దరఖాస్తు అందజేశారు.

సాలూరు మండలం పురోహితునివలస గ్రామానికి చెందిన వి.నాగమణి (కుక్) వి. అరుణకుమారి (వార్డెన్) గా ఏ.పి మోడల్ స్కూల్ లో విధులు నిర్వహిస్తున్నారు, మాకు 18 నెలలు గా జీతాలు రావడం లేదని జీతం ఇప్పించగలరని కోరారు.

గరుగుబిల్లి మండలం సన్యాసి రాజుపేట గ్రామానికి చెందిన బి. పావని పెన్షన్, వినికిడి మిషన్ మంజూరు చేయాలని కోరారు.

పార్వతీపురం మండలం పెదమరికి గ్రామానికి చెందిన వి.శ్రీరంగరాజు బి.జనార్ధన పెదమరికి పంచాయితీ నిధులు దుర్వినియోగం చేసే వారి పైన చర్యలు తీసుకోవాలని దరఖాస్తు అందజేశారు.

సీతంపేట మండలం జల్లార గ్రామానికి చెందిన బి.సత్యం వైట్ రేషన్ కార్డ్ అర్హత ఉన్నప్పటికీ ఒక సంవత్సరం నుంచి రేషన్ ఇవ్వడం లేదని కుటుంబంతో ఇబ్బంది పడుతున్నానని రేషన్ ఇప్పించవలసిందిగా కోరారు.

పార్వతీపురం మండలం అడ్డాపుశీలా గ్రామానికి చెందిన బి.గౌరీశ్వరి పీఎంఇజిపి లోన్ కు అప్లై చేసి యున్నానని బ్యాంకు వారు విల్లింగ్ ఇవ్వడం లేదని దరఖాస్తు అందజేశారు.

సీతంపేట మండలం సంకిలి గ్రామానికి చెందిన బి.మోహన్ రావు, గ్రామస్తులు దిగువ సంకిలి నుండి ఎగువ సంకిలి వరకు రోడ్ పూర్తి కావలసి ఉన్నదని వర్షం వలన రోడ్డు పూర్తిగా పాడైపోయిందని కావున దిగువ సంకిలి నుంచి ఎగువ సంకిలి వరకు రోడ్డు బాగు చేయాలని కోరారు.

బలిజిపేట మండలం నారాయణపురం గ్రామానికి చెందిన ఎస్.అన్నపూర్ణ పాత సదరం సర్టిఫికెట్ రద్దుచేసి కొత్త సదరం సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి బి.జగన్నాథ రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.జి.కృష్ణాజి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి వి.చిట్టి బాబు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్, జిల్లా సరఫరా అధికారి కె.వి.ఎల్.ఎన్ మూర్తి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా పశు సంవర్ధక అధికారి ఏ. ఈశ్వర రావు, జిల్లా విద్యా శాఖ అధికారి డా.ఎస్.డి.వి రమణ, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఉరిటి సాయి కుమార్, జిల్లా ప్రణాళిక అధికారి పి. వీర రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తాళ్లపాకఅన్నమాచార్యులు 520 వర్థంతి సందర్భంగా మెట్లోత్సవం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పద కవితా పితామహుడు శ్రీ తాళ్లపాక అన్నమాచార్యులు 520వ వర్ధంతి పురస్కరించుకొని ఇక్కడ సమీపంలోని కొత్తూరుశ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం కొండ అన్నమాచార్య వాగ్దేవ బృందం మెట్లోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా బృందం వ్యవస్థాపకులు తిమ్మాపాత్రుని చక్రవర్తి ఆధ్వర్యంలో సభ్యులు సప్తగిరి సంకీర్తన గోష్ఠి గానం కోలాటం చేయడం జరిగింది. ఈ ప్రాంతంలో అన్నమయ్య వర్ధంతి సందర్భంగా మొట్టమొదటి సారిగా నిర్వహించిన మెట్లోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి.వి సత్యవతి డాక్టర్ విష్ణుమూర్తి దంపతులు, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అతిథులుగా దేముని గుమ్మం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ లు బొలిశెట్టి శ్రీనివాస రావు, నకలా గోవిందరావు, లలిత, గుణవతి, అన్నమాచార్య వాగ్గేయ వరదాయిని ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు కాంద్రేగుల అరుణ, కూసుమంచి పద్మావతీ, బి. కుమారి, తిమ్మాపాత్రుని లక్ష్మి, సావిత్రి, జయలక్ష్మి పాల్గొన్నారు.

## పరవాడలో స్వతంత్ర సమరయోధురాలు మల్లు స్వరాజ్యం వర్ధంతి వేడుకలు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** మండల కేంద్రమైన పరవాడలో స్వాతంత్ర సమరయోధురాలు మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి. వేడుకలు ఐద్వా, సిఐటియు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు ముందుగా స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు బి ప్రభావతి మాట్లాడుతూ స్వరాజ్యం భూస్వామ్య కుటుంబంలో జన్మించి తెలంగాణ లో నిజాం అరాచక పాలనకు వ్యతిరేకంగా భూస్వాముల కబంధ హస్తాల్లో ఉన్న భూమిని వారి నుంచి విముక్తి చేసి పేదలకు భూమి అప్పగించిన ఘనమైన చరిత్ర తెలంగాణ రైతాంగ పోరాట సాయుధ పోరాటాన్ని దేనిని ఆ పోరాటంలో నాయకత్వం వహించిన కామ్రేడ్స్ సుందరయ్య చంద్ర రాజేశ్వరరావు సారధ్యంలో జరిగిన సాహితి పోరాటంలో మల్లు స్వరాజ్యం నిర్వహించిన పాత్ర అమోఘం అన్నారు నేటి తరానికి ఆదర్శనీయమన్నారు ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఆమె స్ఫూర్తితో పోరాడాలని ప్రభావతి పిలుపు ఇచ్చారు ఆ సాయుధ పోరాటంలో ఫలితంగా నైజాం సర్కార్ నవాబులు సైన్యం వెనక్కి తిరిగి వెళ్ళిపోయేలా నైజాం ప్రాంతాన్ని ఇండియాలో కలిపి నిజం సర్కార్ వెనక్కి వెళ్ళిందని గుర్తు చేశారు. స్వరాజ్యం స్ఫూర్తితో శ్రమజీవులు పోరాటాలను కొనసాగించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పిట్ల మాణిక్యం సిఐటియు నాయకులు ఎస్ వెంకటలక్ష్మి సిహెచ్ దేవుడమ్మ పి అప్పలనాయుడు బి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ లైట్ ను ప్రారంభించిన కెల్ల సత్యనారాయణ



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 13వ వార్డు పరిధి లో గల ఇండో గ్లోబల్ సోషల్ సర్వీసెస్ సొసైటీ హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ సహకారంతో వార్డు అధ్యక్షులు కెల్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో శివాజీ నగర్-2(40 గజాలు) వద్ద హిందూ, క్రిస్టియన్, ముస్లిం స్మశానవాటికలో సోలార్ లైట్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిల్లి వీర్రాజు, బేతా దుర్గారావు, ముస్లిం మత పెద్దలు స్థానిక గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నోటి శుభ్రతపై అవగాహన ఉండాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** నోటి శుభ్రతపై అవగాహన ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డా.బగాది జగన్నాధరావు అన్నారు. ప్రపంచ నోటి శుభ్రతా వారోత్సవాలు (వరల్డ్ ఓరల్ హెల్త్ డే ) ముగింపు సందర్భంగా జిల్లా ఆసుపత్రి వద్ద 'ర్యాలీ' ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి ప్రారంభించారు. జిల్లా ఆసుపత్రి నుండి ఆర్ టి సి కాంప్లెక్స్ వరకు "బి ప్రౌడ్ అఫ్ మౌత్ " నినాదంతో ర్యాలీ నిర్వహించారు. మార్చి 13 నుండి మార్చి 20 వరకు జరిగిన "నోటి శుభ్రతా వారోత్సవాల" లో భాగంగా విద్యాసంస్థలు, అనాథ ఆశ్రమాలు తదితర సంస్థలలో ఉచిత్ డెంటల్ మెడికల్ క్యాంప్ ను నిర్వహించామని ఆయన పేర్కొన్నారు. ఆర్ టి సి కాంప్లెక్స్ లో ఉచిత డెంటల్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డా.బగాది జగన్నాధరావు మాట్లాడుతూ నోటి ఆరోగ్యం చక్కగా ఉండుటకు రోజుకు రెండు సార్లు బ్రష్ చేయాలన్నారు. బ్రష్ చేయు విధానము తెలుసుకోవాలని ఆయన సూచించారు. నోటి కేన్సర్, పొగత్రాగుట , మద్యం సేవించుట, ఖైనీలు, గుట్కాలు నమలుట వలన వచ్చే అనర్థాలు గూర్చి ఆయన వివరించారు. ప్రతి 6 నెలలకు ఒకసారి డెంటల్ డాక్టర్ వద్దకు వెళ్లి పరీక్షించుకోవలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ డా. బి. వాగ్దేవి, టి బి జిల్లా నియంత్రణ అధికారి డా. ఏ. శ్యామ్ కుమార్, డా. శేషగిరి, దంత వైద్యులు డా.ఆర్. శ్యామల, కె. సౌజన్య, డా.దినేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ చిరంజీవి రావుకు శుభాకాంక్షలు తెలిపిన వియ్యపు చిన్న



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర పట్టభద్రులు. టిడిపి ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు ను జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో పరవాడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్న, గ్రామ కమిటీ అధ్యక్షులు గొంప మారు నాయుడు, మాసవరపు నాగేష్, వెన్నెల రాజు,యలమంచిలి కిషోర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎన్టీపీసీ జిజిఎం ను మర్యాదపూర్వకంగా కలిసిన కార్పోరేటర్ శ్రీనివాస్



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** ఎన్టీపీసీ సింహాద్రి గ్రూప్ జనరల్ మేనేజర్ సంజయ్ సింహ ను జీవీఎంసీ 79 వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి వార్డులో సమస్యలను వివరించారు. సిఎస్ఆర్ నిధులతో క్యాన్సర్ హాస్పిటల్ కు ధర్మశాల నిర్మించాలని, చుట్టుపక్కల గ్రామాలకు, మరియు పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించాలని, స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఏర్పాటు చేయాలని, వార్డులో గల స్మశానవాటికలు అభివృద్ధి చేయాలని, లైబ్రరీ, స్కూల్ పిల్లలకు స్పోర్ట్స్ కిట్స్, స్కాలర్షిప్ , అగనంపూడి జూనియర్ కాలేజ్ పిల్లల కూర్చోవడానికి బల్లలు ఇవ్వాలని, గొల్లపేట గ్రామానికి శుద్ధి చేసే మంచినీటి ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జిజిఎం తప్పకుండా చేస్తామని హామీ ఇచ్చారు.

## మర్రిగూడ గ్రామానికి పక్కా గృహాలు మంజూరు చేయండి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా, కొమరాడ మండలం, పాలెం పంచాయితీ, మర్రిగూడ గ్రామానికి పక్కా ఇల్లు మంజూరు చేయాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. సోమవారం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్ ను జనసేన పార్టీ నాయకులు వంగల దాలి నాయుడు, తాడేలా శ్రీరాములు నాయుడు, రాజాన రాంబాబు, ఎస్. చంద్రశేఖర్, ఎస్. నవీన్, హెచ్. సూర్య, బి.రంజిత్, కే.ఠాగూర్, బి. ప్రశాంత్, ఎం.పవన్, ఎం. చంటి, ఎన్.అజాద్ తదితరులు కలిసి మర్రిగూడ గ్రామ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారితో మాట్లాడుతూ గ్రామంలో ఉన్న 56 నివాసాలకు గాను 30 గృహాల వరకు పూరి గుడిసెలే ఉన్నాయన్నారు. వాటికి పక్కా గృహాలు మంజూరు చేయాలని కోరారు. వేసవిలో అగ్నిప్రమాదం, వర్షాకాలంలో వర్షానికి కారిపోతుండడంతో ఇబ్బంది పడుతున్నామన్నారు. అలాగే గ్రామం నుండి పాలెం జంక్షన్ రావికోన వరకు రహదారి సదుపాయం కల్పించాలన్నారు. రహదారి బాగులేకపోవటంతో ప్రస్తుతం అత్యవసర అంబులెన్సులు కూడా రాకపోకలు సాగించలేని పరిస్థితి అన్నారు. ఏమాత్రం వర్షం పడిన రహదారంతా బురదమయమై రాకపోకలు సాగించలేని పరిస్థితి అన్నారు. అలాగే గ్రామంలో నీటి సమస్య ఉందని సమస్య పరిష్కరించాలని కోరారు. గ్రామానికి చెందిన స్మశాన వాటికను కొంతమంది కబ్జా చేశారని, స్మశాన వాటిక కబ్జాలను అరికట్టాలను కోరారు. ఈ సందర్భంగా ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ పక్క గృహాలు ఎన్ని కావాలన్నా ఇవ్వగలమన్నారు. ఈ విషయమై గృహాలు మంజూరు చెయాలని గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ను ఆదేశించారు. స్మశాన వాటిక, తాగునీరు, రోడ్డు సదుపాయం తదితరు వాటిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా వారు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసైనికులు పాల్గొన్నారు.

## జాతీయ హ్యాండ్ బాల్ పోటీలకు నెల్లిమర్ల విద్యార్థిని ఎంపిక



**విజయనగరం:** ఉత్తర ప్రదేశ్ లోని వారణాశి లో ఈ నెల 22 నుంచి వరకు జరగనున్న జాతీయ జూనియర్ హ్యాండ్ బాల్ పోటీలకు నెల్లిమర్ల డా.అంబేడ్కర్ గురుకులంలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థిని ఏ. హారిక ఎంపికయ్యింది. మన రాష్ట్ర జట్టు తరపున ఈ హ్యాండ్ బాల్ పోటీల్లో హారిక ఆడనుంది. జాతీయ స్థాయిలో పోటీలకు హారిక ఎంపిక కావడం పట్ల గురుకులాల జిల్లా సమన్వయ అధికారి బి.చంద్రావతి, కళాశాల ప్రిన్సిపాల్ కే. ఉషారాణి, పి.డి.వీరమని, పి.ఇ.టి. అప్పల నరసమ్మ హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు.

## ఘనంగా నటభూషణ్ శోభన్ బాబు వర్ధంతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రుల అందాల నటుడు నటభూషణ్ శోభన్ బాబు వర్ధంతి సందర్భంగా స్థానిక విజయరామరాజుపేట వినాయకుని గుడి వద్ద సోమవారం ఆలిండియా శోభన్ బాబు ఫ్యాన్స్ అధ్యక్షులు ముగడ అప్పారావు ఆధ్వర్యంలో శోభన్ బాబు వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ముందుగా శోభన్ బాబు చిత్రపటానికి విజయరామరాజుపేట గ్రామ కమిటీ సభ్యులు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు పలకా రాము, ఆళ్ల శివ రామ సత్యనారాయణ, బొబ్బిలి అప్పారావు, యల్లంకి సత్తిబాబు, పలకా సత్యనారాయణ, పిట్ల బుద్వేశ్వరరావు, అప్పికొండ వెంకట్రావు, ఆళ్ల రామచంద్రరావు, దాడి జగన్, పిట్ల రాజు, పిల్లి బుజ్జి, పళ్ళ సత్యప్పారావు, బుక్ షాప్ రాజు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# షుగర్ పేషెంట్స్.. మామిడి పండ్లు తినవచ్చా..?



జ్యూసీ, పల్పీ... స్వీట్ మామిడి పండ్లు అంటే ఇష్టముండని వారుండరు. మంచి రంగు, అమోఘమైన వాసన, నోరూరించే ఈ పండ్లు ఎంత తిన్నా తనివి తీరదు. ఈ టేస్టీ.. టేస్టీ పండ్లు వేసవికాలంలో మాత్రమే దొరుకుతాయి. మన దేశంలో రసాలు, బంగినపల్లి, ఆల్ఫోన్సో, దాషేరి... ఇలా 1500 కంటే ఎక్కువ రకాల మామిడి పండ్లను పండిస్తారు. మామిడిలో ఒక్కో రకానికి ఒక్కో స్పెషల్ టేస్ట్ ఉంటుంది. అయితే, డయాబెటిక్ పేషెంట్స్‌కు మాత్రం మామిడి పండ్లు తినాలా వద్దా.. అనే డౌట్ ఉంటుంది. షుగర్ పేషెంట్స్ మామిడి పండ్లు తినవచ్చా..? లేదా..?

పచ్చి మామిడి కాయలు తింటే.. రక్తంలో చక్కెర స్థాయిలు పెరగవని అన్నారు. పండిన మామిడి తింటే.. బ్లడ్ షుగర్ లెవల్స్ పెరుగుతాయని అన్నారు. ముఖ్యంగా.. అనియంత్రిత మధుమేహం ఉన్నవారిలో రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు ఇంకా ఎక్కువగా పెరుగుతుంటాయని అన్నారు.

ప్రస్తుతం రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు కంట్రోల్‌లో ఉన్న వ్యక్తులు మామిడి పండ్లు ఆస్వాదించవచ్చని, అయితే సరైన మొత్తంలో, సరైన సమయంలో, సరైన మార్గంలో మాత్రమే తీసుకోవాలని అన్నారు. ఒక మామిడి పండులో 15 గ్రా కార్బోహైడ్రేట్లు ఉంటాయి. పండ్ల ద్వారా 30 గ్రాముల కార్బోహైడ్రేట్లను తీసుకోవచ్చని డాక్టర్ అంటున్నారు. మామిడి పండ్లు తిన్నా.. మితంగా మాత్రమే తీసుకోవాలని అన్నారు.

కార్బోహైడ్రేట్లు రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి, అయితే మామిడిలో ఫైబర్ కంటెంట్ చక్కెర శోషణ రేటును పరిమితం చేయడానికి సహాయపడుతుంది. మామిడి పండ్లు తిన్న తర్వాత.. రక్తంలో చక్కర స్థాయిలు అదుపులోనే ఉంటాయి. మామిడి పండులో.. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. మామిడి పండ్లలో GI 51 ఉంటుంది.

మామిడి పండ్లలో డైటరీ ఫైబర్, విటమిన్ బి కాంప్లెక్స్, విటమిన్ సి, విటమిన్ కె, ఎ వంటి పోషకాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. అదనంగా, మామిడిపండ్లలో పొటాషియం, మెగ్నీషియం, రాగి వంటి మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. వీటిలో కొలెస్ట్రాల్, సంతృప్త కొవ్వులు తక్కువగా ఉంటాయి. ఈ పోషకాలు.. షుగర్ పేషెంట్స్‌కు మేలు చేస్తాయి. మామిడి పండ్లలో ఒమేగా-3, ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్స్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు.. రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయి.

# మీ లివర్‌కి ప్రాబ్లమ్ ఉంటే చర్మం ఇలా ఉంటుంది

కాలేయంలో కొవ్వు పేరుకుపోతే వాపు వస్తుంది. దీని వల్ల చాలా సమస్యలు వస్తాయి. అయితే, కొన్ని జాగ్రత్తలు తీసుకోవడంతో సమస్య పరిష్కారమవుతుంది. ఫ్యాటీ లివర్‌ని హెపాటిక్ స్టీటోసిస్ అని కూడా అంటారు. లివర్‌లో కొవ్వు పెరిగినప్పుడే ఈ సమస్య వస్తుంది. లివర్‌లో కొద్దిగా కొవ్వు ఉంటే సాధారణమే. అదే ఎక్కువైతే ఆరోగ్య సమస్యగా మారుతుంది.

**లివర్ చేసే పనులు..?** శరీరంలోని విష పదార్థాలను బయటికి పంపడంతో పాటు అనేక పనులు చేస్తుంది కాలేయం. కొవ్వులు, ప్రోటీన్స్, కార్బోహైడ్రేట్స్‌ని జీవక్రియ చేసి, గ్లైకోజెన్, విటమిన్స్, ఖనిజాలను నిల్వ చేస్తుంది. శరీరంలో ఎన్నో పనులని లివర్ చేస్తుంది. అందుకే, ఎప్పటికప్పుడు ఈ లివర్‌ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లివర్‌కి వచ్చే సమస్యల్లో ఫ్యాటీ లివర్ ఒకటి. లివర్‌లో కొవ్వు పేరుకుపోయినప్పుడు ఇది వస్తుంది.

**ఫ్యాటీ లివర్ రకాలు..** ఫ్యాటీ లివర్ రెండు రకాలుగా ఉంటుంది. అందులో ఒకటి నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్, ఆల్కహాలిక్ స్టీటో హెపటైటిస్



అని పిలిచే ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్. నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ అనేది సాధారణంగా అధికబరువు, ఊబకాయం ఉన్నవారంలో వచ్చే సమస్య. ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ ఆల్కహాల్ ఎక్కువగా తీసుకోవడం వల్ల వస్తుంది. దీని వల్ల కాలేయంలో కొవ్వు పేరుకుపోతుంది. ఈ రెండూ సమస్యలు కూడా లివర్‌కి ఏమాత్రం మంచిది కాదు.

**లక్షణాలు..** కడుపు నొప్పి, కడుపు ఉబ్బరం, కడుపు కుడి పై భాగంలో నిండిన భావన, వికారం, ఆకలి లేక పోవడం, బరువు తగ్గడం, పొత్తికడుపు ఉబ్బడం, కాళ్ళు ఉబ్బడం, అలసట, మానసిక గందరగోళం. బలహీనత.

**లివర్ ఫెయిల్యూర్..** లివర్‌కి వచ్చే సమస్యల్లో లివర్ సిర్రోసిస్ కూడా ఒకటి. ఇది కాలేయ సమస్యల్లో ప్రమాదకరమైన సమస్య. సిర్రోసిస్ నిరంత, దీర్ఘకాలిక కాలేయ దెబ్బతినడం వల్ల కాలేయంపై స్కార్స్ ఏర్పడతాయి. మచ్చలు పెరిగి కాలేయం సరిగ్గా పనిచేయదు. సిర్రోసిస్ వల్ల ఎక్కువ నష్టం జరుగుతుంది. కాలేయం పనితీరు తగ్గుతుంది. దీనినే లివర్ ఫెయిల్యూర్ అంటారని హెల్త్ బాడీ చెబుతుంది.

**సిర్రోసిస్ లక్షణాలు..?** చర్మంపై దురద, పచ్చ కామెర్లు, గాయాలు.

**ఎవరికొస్తుంది..** లివర్ ప్రాబ్లమ్స్ ఎవరికైనా వస్తాయి. కొంతమందికి ఈ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

**కారణాలు..** అధికబరువు, టైప్ 2 డయాబెటిస్, మెటబాలిక్ సింర్డోమ్ ఉన్నవారికి, మందులు తీసుకునే వారికి, ఆల్కహాల్ తీసుకునేవారికి, పొగత్రాగే వారికి, కొవ్వు ఎక్కువగా తీసుకునే వారు, ప్రాసెస్డ్ ఫుడ్ తినేవారికి, ఇలాంటి వారికి ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు..** పండ్లు, కూరగాయలు, హెూల్ గ్రెయిన్స్, హెల్దీ ఫ్యాట్ ఫుడ్స్ తీసుకోవడం చాలా ముఖ్యం. అదే విధంగా సరైన బరువు ఉండేలా చూసుకోండి. దీంతో వర్కౌట్ చేయడం మరువొద్దు.

# ఎప్పుడూ నోరు ఆడిస్తూనే ఉన్నారా? ఎంత తిన్నా ఇంకా ఆకలేస్తుందా?

కొందరు ఎప్పుడూ నోరు ఆడిస్తూనే ఉంటారు. అంటే ఏదో ఒకటి తింటూనే ఉంటారు. కడుపు నిండి భోజనం చేసిన 10 నిమిషాల తర్వాత కూడా ఏదో ఒకటి తినాలనిపిస్తుంది కొంత మందికి. కొందరైతే ఎప్పుడూ ఆకలితోనే ఉంటారు. తరచూ ఏదో ఒకటి తినాలనిపించే దానిని ఆల్వేస్ హంగ్రీగా పేర్కొనవచ్చు.

అయితే ఇలా ఎందుకు జరుగుతుంది? ఎంత తిన్న ఇంకా తినాలని ఎందుకు అనిపిస్తుంది? ప్రతి 5, 10 నిమిషాలకోసారి ఏదైనా తినాలన్న కోరిక ఎందుకు కలుగుతుంది?

1. తగినంత ప్రోటీన్ తినకపోవడం ప్రోటీన్లు ఆకలిని తగ్గిస్తాయి. ప్రోటీన్లు శరీరంలోపలికి వెళ్లగానే కడుపు నిండిన భావన కలిగే హార్మోన్లు ఉత్పత్తి కావడాన్ని ప్రేరేపిస్తాయి. అలా కడుపు నిండినట్లుగా అనిపిస్తుంది. తక్కువ ప్రోటీన్ తీసుకుంటే ఆకలిగా అనిపిస్తుంది. తినే ఆహారంలో ప్రోటీన్ ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. మాంసం, పౌల్ట్రీ, చేపలు, గుడ్ల వంటివి తినాలి.

2. తగినంత నిద్రలేకపోవడం మెదడు పనితీరుకు, రోగనిరోధక వ్యవస్థ పనితీరుకు సరైన నిద్ర చాలా అవసరం. తగినంత నిద్ర లేకపోవడం వల్ల అనేక రకాల జబ్బులు వస్తాయి. తగినంత నిద్రలేకపోవడం వల్ల ఆకలి ఎక్కువవుతుంది. కంటినిండా నిద్రపోవడం వల్ల ఆకలిని ప్రేరేపించే గ్రెలిన్ హార్మోన్ నియంత్రణలో ఉంటుంది.

3. రిఫైన్డ్ కార్బ్స్ ఎక్కువగా తినడం ప్రాసెస్



చేయబడిన పిండి పదార్థాలు ఎంత ఎక్కువగా తిన్నా కడుపు నిండిన భావన కలగదు. రిఫైన్డ్ ఫుడ్స్ లో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు తొలగించబడతాయి. అందువల్ల ఆకలి ఏమాత్రం తగ్గదు. మైదా పిండి, బ్రెడ్, పాస్తా, చక్కెర పానీయాలు, సోడా, స్వీట్లు, ప్యాకెజ్డ్ ఫుడ్స్ అన్ని ఆకలిని పెంచుతాయి.

4. తక్కువ కొవ్వున్న ఆహారాలు తినడం కడుపు నిండుగా ఉంచడంలో కొవ్వు కీలక పాత్ర పోషిస్తుంది. తగినంత కొవ్వు తీసుకోకపోతే శరీరానికి మంచి ఫ్యాట్ అందదు. కొవ్వు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం తీసుకుంటుంది. దీని వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. మీడియం చైన్ ట్రైగ్లిజరైడ్లు, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ వంటి మంచి కొవ్వులు తీసుకోవాలి.

5. తగినంత నీరు తాగకపోవడం శరీరం హైడ్రేటెడ్ గా ఉండటం చాలా కీలకం. శరీరంలో తగినంత నీరు ఉంటేనే అన్ని శరీర క్రియలు సాఫీగా, సవ్యంగా జరుగుతాయి. తినడానికి కొద్ది సమయం ముందు నీరు తాగడం ద్వారా తక్కువగా తినడంతో పాటు కడుపు నిండిన భావన కలుగుతుంది.

6. ఫైబర్ తీసుకోకపోవడం ఆహారంలో ఫైబర్ కీలకం. ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారం తింటే కడుపు ఎక్కువ సేపు నిండి ఉన్నట్లుగా అనిపిస్తుంది. తక్కువ ఫైబర్ తీసుకుంటే అరుగుదల వేగం పెరిగి కడుపు త్వరగా ఖాళీ అయిపోతుంది. దీని వల్ల ఆకలి వేస్తుంది.

7. ఎక్కువగా మద్యం తాగితే ఆకలి స్టిమ్యు లేటింగ్ ఎఫెక్ట్ లను ఆల్కహాల్ ఎక్కువగా ప్రభావితం చేస్తుంది. ఆల్కహాల్ ఆకలిని తగ్గించే లెప్టిన్ వంటి హార్మోన్లను నిరోదిస్తుంది. అందుకే ఎక్కువ ఆల్కహాల్ సేవిస్తే ఎక్కువ ఆకలిగా అనిపిస్తుంది.

8. ఒత్తిడి ఎదుర్కొంటుంటే ఒత్తిడి & ఆకలి మధ్య గల సంబంధాలు కొంచెం సంక్లిష్టంగా ఉంటుంది. శరీరం ఒత్తిడికి గురయినప్పుడు అడ్రినలిన్ & కర్టిసోల్ వంటి హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. ఎన్నో ఇతర కారణాలు అడ్రినలిన్ ఉత్పాదకతను మరింత తీవ్రంగా పెంచడం వల్ల ఆకలి ఎక్కువగా వేస్తుంది.

9. కొన్నిరకాల మందులు తీసుకుంటే కొన్ని రకాల మందులు ఆకలిని పెంచుతాయి. క్లోజాపైన్, ఒలాన్జాపైన్ వంటి యాంటీసైకోటిక్స్, యాంటిడిప్రెసెంట్స్, మూడ్ స్టెబిలైజర్లు, కార్టికోస్టెరాయిడ్స్, యాంటిసైజర్ డ్రగ్స్ వల్ల ఆకలి వేస్తుంది.

# ఈ జబ్బులు ఉన్నవారు పసుపు పాలు అస్సలు తాగకూడదు!



పసుపు మరియు పాలు రెండూ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఈ రెండు కలిపి తీసుకోవడం కూడా బాడీకి చాలా మంచిది. ఈ పాలలో చాలా పోషకాలు ఉంటాయి. పసుపు పాలు ఎన్నో రకాల వ్యాధులను నయం చేస్తుంది. అయితే ఈ పసుపు పాలు కొందరికి హాని చేస్తాయి. ఈ సమస్యలు ఉన్నవారు పసుపు పాలు అస్సలు తాగకూడదు. ఒక వేళ తీసుకున్నారంటే అనారోగ్యం కొనితెచ్చుకున్నట్లే.

**ఇలాంటి వారు పసుపు పాలు తాగకూడదు**

**1. కడుపు నొప్పి ఉన్నవారు..** ఉదర సంబంధిత సమస్యలతో బాధపడేవారు పసుపు పాలు తాగకూడదు. ఎందుకంటే ఇది శరీరంలో గ్యాస్‌తోపాటు వేడి కూడా పెంచుతుంది. దీని వల్ల జీర్ణక్రియ సరిగ్గా అవ్వదు. పసుపులో ఉండే కర్కుమిన్ కారణంగా మీరు అతిసారం బారిన పడే అవకాశం ఉంది. వాంతులు కూడా అవ్వచ్చు.

**2. సంతానం లేని పురుషులు..** పెళ్లి అయిన ప్రతి వ్యక్తి తండ్రి కావాలను కుంటాడు. ఒక వేళ మీరు పసుపు పాలు తీసుకుంటే అది మీ స్పెర్మ్ నాణ్యతను తగ్గిస్తుంది. దీని కారణంగా మీకు సంతానోత్పత్తి కలగకపోవచ్చు.

**3. కాలేయం, గాల్ బ్లాడర్ వ్యాధితో బాధపడుతున్న వారు:** కాలేయం మరియు పిత్తాశయం రెండూ మన శరీరంలో చాలా ముఖ్యమైన భాగాలు. లివర్ మరియు గాల్ బ్లాడర్ సమస్యలతో బాధపడేవారు పసుపు పాలుకు దూరంగా ఉండాలి, లేకపోతే మీ సమస్య మరింత పెరుగుతుంది

**4. గర్భిణీ స్త్రీలు దూరంగా ఉండాలి:** గర్భిణీ స్త్రీలు పసుపు పాల అస్సలు తాగకూడదు. ఇది గర్భాశయంపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. అంతేకాకుండా రక్తస్రావ సమస్యలకు దారి తీస్తుంది.

## వేసవిలో చెరుకు రసం తప్పనిసరిగా తాగండి.. రోజంతా శక్తితో ఉత్సాహంగా ఉంటారు



వేసవి మొదలైంది. మండే ఎండలకు మనమందరం చల్లటి పదార్థాలను ఎక్కువగా తినడానికి ఇష్టపడతాము. అందుకే వేసవిలో చాలా మంది శీతల పానీయాలు, మజ్జిగ వంటివి తీసుకుంటారు.. అయితే వీటికి బదులు చెరుకు రసం తాగితే మీ శరీరానికి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. అవును, చెరకు రసం తాగడం వల్ల దాహం తీరడమే కాకుండా అనేక ప్రయోజనాలను కూడా పొందవచ్చు. చెరకు రసంలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కాల్షియం, ఐరన్ వంటి గుణాలు ఇందులో అధికంగా ఉన్నాయి. ఇవన్నీ శరీరానికి మేలు చేసేవే. చెరకు రసం తాగడం వల్ల రోగనిరోధక శక్తి కూడా బలపడుతుంది.

**చెరుకు రసం తాగడం వల్ల కలిగే లాభాలు:** రోగనిరోధక శక్తి బలపడుతుంది- చెరకు రసం ఒక సహజ రోగనిరోధక శక్తిని పెంచే పానీయం. ఇందులో యాంటీ ఆక్సిడెంట్, ఫొటోప్రొటెక్టివ్ ఎలిమెంట్స్ ఉంటాయి. ఇవి శరీరం రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ప్రతిరోజూ చెరకు రసాన్ని తీసుకుంటే మీ రోగనిరోధక శక్తి బలంగా మారటంతో పాటుగా మీరు అనేక వ్యాధుల నుండి బయటపడతారు.

**శరీరంలో శక్తి నిలిచి ఉంటుంది:** చెరకు రసం ఒక సూపర్ ఎనర్జీ డ్రింక్. అందుకే చెరుకు రసం తాగినట్టయితే, ఎనర్జీ లెవెల్ పెరిగి అలసట దూరమవుతుంది. అంతే కాదు దీన్ని తీసుకోవడం ద్వారా డీహైడ్రేషన్ సమస్యను దూరం చేసుకోవచ్చు.

ఎముకలు దృఢంగా మారతాయి- చెరుకు రసం తాగితే ఎముకలు దృఢంగా మారుతాయి. ఇందులో క్యాల్షియం, ఫాస్పరస్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి ఎముకలను బలోపేతం చేస్తాయి. అందుకే రోజూ చెరుకు రసం తాగడం వల్ల ఎముకల నొప్పుల నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది.

కాలేయం ఆరోగ్యంగా ఉంటుంది- చెరకు రసం కాలేయానికి చాలా మేలు చేస్తుంది. ఎందుకంటే ఇది శరీరంలోని టాక్సిన్స్‌ను బయటకు పంపడంలో సహాయపడుతుంది.

## అందానికే కాదు, ఆరోగ్యానికి కూడా.. ముఖ్యంగా ఈ సమస్యలకు ఇది చక్కటి పరిష్కారం..!



చర్మ సంరక్షణలో రోజ్ వాటర్‌కి ప్రత్యక స్థానం ఉంది. అందుకే చాలా ఎక్కువగా దీనిని ఉపయోగిస్తారు. గులాబీ రేకుల నుంచి తయారైన ఈ నీరు చర్మాన్ని హైడ్రేట్ చేయడానికి , పోషణకి ఉపయోగపడుతుంది. దీనిలోని కొన్ని రకాల పోషకాలు మన చర్మాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అయితే చాలా మందికి తెలియని విషయమేమిటంటే.. రోజ్ వాటర్‌తో ఆరోగ్యానికి కూడా చాలా రకాలు ప్రయోజనాలు ఉన్నాయి. అందుకే కొంత మంది మందులు, ఆహార పదార్థాలలో కూడా రోజ్ వాటర్ వాడతారు. మార్కెట్‌లో లభించే రోజ్ వాటర్‌ను ఇంట్లోనే సులభంగా తయారు చేసుకోవచ్చు.

**గాయాలు:** రోజ్ వాటర్ క్రిమినాశక లక్షణాలను కలిగి ఉంటుంది. దీని కారణంగా గాయాలు వేగంగా నయం అవుతాయి. గులాబీ రేకుల నుంచి ఇతర మందులని తయారు చేస్తారు. వీటిని గాయాలు, చర్మ అలెర్జీలు లేదా ఇతర సమస్యలను నయం చేయడానికి ఉపయోగిస్తారు.

**ఒత్తిడి:** రోజ్ ఆయిల్ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. గులాబీ రేకులతో చేసిన నీళ్లతో స్నానం చేయడం వల్ల మనసుకు ప్రశాంతతతోపాటు మంచి అనుభూతి కలుగుతుంది.

**గొంతు నొప్పి:** ప్రాచీన కాలంలో భారతీయులు గులాబీ రేకుల ద్వారా కూడా మందులని తయారుచేసేవారు. దీనికి ఆయుర్వేదంలో కూడా ప్రముఖ స్థానం ఉంది. నేటికీ స్వదేశీ మందులలో రోజ్ వాటర్ చేర్చడం ద్వారా గొంతులో వాపుని తొలగించవచ్చు. దీని యాంటీ బాక్టీరియల్ ప్రభావాలు గొంతు సమ స్యల నుంచి ఉపశమనం పొందడంలో సహాయపడతాయి.

**కంటి చికాకు:** పాత రోజుల్లో కళ్లను శుభ్రం చేయడానికి రోజ్ వాటర్‌ను ఉపయోగించేవారు. ఇది కళ్ళలో చికాకు లేదా దురదను తొలగించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. నేటి కాలంలో కంటి సంరక్షణ ఉత్పత్తులు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. ఇందులో రోజ్ వాటర్ ఖచ్చితంగా వినియోగిస్తారు. చర్మానికి, కళ్లకు చల్లదనాన్ని ఇచ్చే రోజ్ వాటర్‌ని కూలింగ్ ఏజెంట్ అని కూడా అంటారు.

**జీర్ణక్రియ:** అనేక పరిశోధనలలో రోజ్ ఎసెన్స్‌తో కడుపు సమస్యలను సులభంగా అధిగమించవచ్చని తేలింది. పురాతన కాలంలో గులాబీ రేకులను కడుపుని శాంతపరచడానికి ఉపయోగించేవారు. రోజ్ వాటర్‌తో ఉబ్బరం లేదా ఇతర కడుపు సమస్యలను తగ్గించవచ్చు.

## పర్పుల్ కలర్ ఫుడ్ తో ఎన్ని లాభాలో తెలుసా..?



బిజీ లైఫ్, మారిన జీవన శైలి కారణంగా మీరు అనేక రకాల ఇన్ఫెక్షన్లు మరియు వ్యాధుల బారిన పడతారు. ఇలాంటి సమయంలో మీరు మంచి ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. పల్పర్ కలర్ పండ్లు, కూరగాయలు తీసుకోవడం వల్ల మిమ్మల్ని ఎటువంటి అనారోగ్య సమస్యలు చుట్టుముట్టవు. రీసెంట్ రోజుల్లో పర్పుల్ కలర్ వెజిటేబుల్స్ మరియు పండ్లు పట్ల క్రేజ్ బాగా పెరిగిపోయింది. ఎందుకంటే ఇవి రుచిగా ఉండటమే కాకుండా ఆరోగ్య పరంగా కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.

**పర్పుల్ కలర్ ఫుడ్ తినడం వల్ల కలిగే ప్రయోజనాలు**

మీరు ఎరుపు మరియు నారింజ రంగుల క్యారెట్‌లను చాలాసార్లు తింటూ ఉంటారు. అయితే మీరు పర్పుల్ క్యారెట్‌లను తినడం వల్ల ఆరోగ్యం మెరుగుడుతుంది. మీ జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అంతేకాకుండా మీకు ఎలాంటి ఉదర సంబంధిత సమస్యలు తలెత్తవు.

పర్పుల్ క్యాబేజీతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఇది తినడం వల్ల ఇది శరీరంలో వాపును తగ్గించడమే కాకుండా మీరు అనేక రకాల క్యాన్సర్ల నుండి బయటపడతారు.

ప్యాషన్ ఫ్రూట్ అనేది చాలా మందికి తెలియదు. దీని శాస్త్రీయ నామం Passiflora Edulis దీని పైభాగం ఊదా రంగులో, లోపలి భాగం పసుపు రంగులో ఉంటుంది. దీన్ని తినడం వల్ల మీ రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అంతేకాకుండా ఇది అనేక రకాల ఇన్ఫెక్షన్లు మరియు వ్యాధులను దూరం చేస్తుంది.

లిలి బీట్ రూట్ హెల్తీ ఫుడ్. ఇందులో విటమిన్లు, మినరల్స్ మరియు యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. దీనిని తినడం వల్ల బరువు తగ్గడంతోపాటు రక్తంలో హిమోగ్లోబిన్ పెరుగుతుంది. బీట్ రూట్ ను జ్యూస్ లేదా సలాడ్ రూపంలో కూడా తీసుకోవడం చాలా ప్రయోజనం కలుగుతుంది.

## రోజూ జ్యూస్ తాగితే ఏమౌతుంది..?



ప్రతిరోజూ క్రమం తప్పకుండా జ్యూస్ తాగడం వల్ల ఆరోగ్యం బాగుంటుంది. ఏ విధమైన దుష్ప్రభావం పడదు. పోషకాలతో నిండి ఉండే జ్యూస్ వల్ల సదా ఆరోగ్యంగా ఉంటారు. రోజూ జ్యూస్ తాగడం వల్ల ఏం జరుగుతుందనేది తెలుసుకుందాం..

తాజా పండ్లు, కూరగాయలు జ్యూస్ తాగడం వల్ల శరీరానికి కావల్సిన విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి. ఈ పోషకాలు రోగ నిరోధక శక్తి పెంచడంలో దోహదపడతాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. శరీరంలోని కణాల నిర్మాణం, డెడ్ సెల్స్ కారణంగా తలెత్తే నష్టాన్ని నివారించేందుకు ఉపయోగపడతాయి. జ్యూస్ క్రమం తప్పకుండా తాగడజం వల్ల శరీరం ఎప్పుడూ హైడ్రేట్‌గా ఉంటుంది. అయితే పంచదార అధికంగా ఉండే జ్యూస్‌కు దూరంగా ఉంటే మంచిది.

కొన్ని రకాల జ్యూస్‌లు ముఖ్యంగా స్వీట్ ఎక్కువ మోతాదులో ఉండేవి తాగడం వల్ల శరీరంలో బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరుగుతాయి. దీనివల్ల ఎనర్జీ లోపం తలెత్తుతుంది. ఇన్సులిన్ నిరోధకతకు ముప్పు ఏర్పడుతుంది. అందుకే డయాబెటిస్ రోగులు అరటి, మామిడి, సపోటా, పనస, శీతాఫలాలకు దూరంగా ఉండాలంటారు వైద్యులు.

జ్యూస్‌లో కేలరీలు ఎక్కువ మోతాదులో ఉంటాయి. ప్రత్యేకించి పంచదార మిక్స్ చేసుకుని తాగితే మంచిది కాదు. అంటే కేలరీలు పెరగడం వల్ల బరువు వేగంగా పెరుగుతారు. ఆరోగ్యంపై దుష్ప్రభావం పడుతుంది. పంచదార ఎక్కువగా ఉండే జ్యూస్ సేవించడం వల్ల పళ్లకు మంచిది కాదు. ఇందులో ఉండే పంచదార మీ నోట్లో బ్యాక్టీరియాను పెంచుతుంది. దంత సమస్యలు తలెత్తుతాయి.

## ఏపీడబ్ల్యూజేఎఫ్ ఉగాది ఉత్సవాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని ఆంధ్రా యూనివర్సిటీ అంబేద్కర్ ఆడిటోరియంలో తెలుగు సంవత్సరాది ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పివిజి డి ప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐదుగురు సీనియర్ జర్నలిస్టులను వైస్ ఛాన్సలర్ కర్ కమల్లు ప్రత్యేకంగా సన్మానించారు! ఇందులోభాగంగా నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్టు, జనోదయ న్యూస్ విజన్ హిందీ దినపత్రిక డిప్యూటీ ఎడిటర్ కె.వి.శర్మను ముఖ్యఅతిథి కమలం పూలమాలలు వేసి నూతన వస్త్రాలను బహూకరించి సత్కరించారు! కార్యక్రమంలో జాతీయ కూటమి జనరల్ జాతీయ కార్యదర్శి, సింహాచలం దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యుడు, విశాఖపట్నం ఎయిర్‌పోర్టు అథారిటీ సభ్యుడు, విశాఖపట్నం జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షుడు గట్ల శ్రీనుబాబు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు.

ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ పోతుమహంతి నారాయణ్, ఈరోటి ఈశ్వరరావు, శ్రీ రాజ్ శేఖర్ మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## శ్రీమతి జ్యోతి సరళ స్మారక కళాపరిషత్. రాష్ట్రస్థాయి నాటికల పోటీలు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెం వి.వి రమణ రైతు భారతి ఓపెన్ థియేటర్లో ఈనెల 20 నుండి 22 వరకు శ్రీమతి జ్యోతి సరళ స్మారక పరిషత్ డైమండ్ హిట్స్ సౌజన్యంతో ఉభయ తెలుగు రాష్ట్రాల ద్వితీయ ఆహ్వాన నాటికల పోటీలు నిర్వహిస్తున్నట్టు పరిషత్ కార్యదర్శి పిసిహెచ్ నాయుడు తెలిపారు. నాటికలు ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి 9 గంటల వరకు నిర్వహించబడతాయని తెలిపారు. 20వ తేదీన విజయవాడ వారిచే హర్ష క్రియేషన్స్ వారి స్వర్ణకమలాలు, 8 గంటలకు చిలకలూరిపేట వారి అంజన రాథోడ్ థియేటర్స్ వారిచే నాన్న నేను వచ్చా నాటికలు ప్రదర్శించబడతాయి. 21న సాయంత్రం 6:30 గంటలకు విశాఖపట్నం నటరాజ్ ఆర్ట్స్ క్రియేషన్స్ ది లాస్ట్ జడ్జిమెంట్, 8 గంటలకు హైదరాబాద్ భూమిక థియేటర్ గ్రూపు వారిచే బరి బత్తుల రాజు, విశాఖపట్నం ఎస్ జె ఎస్ స్మారక కళాపరిషత్ వారిచే తపన నాటిక ప్రదర్శించబడతాయి. 22న 6:30 గంటలకు సర్వాని గ్రామీణ గిరిజన సాంస్కృతిక సేవా సంఘం వారికి కొత్త పరిమళం, ఎనిమిది గంటలకు పండు క్రియేషన్స్ కొవ్వాలు వారిచే పక్కింటి మొగుడు నాటిక ప్రదర్శించబడతాయి. అదే రోజు రాత్రి 9:15 నిమిషాలకు సీనియర్ నటుడు దర్శకుడు పిల్లా సన్యాసిరావుకు సన్మాన కార్యక్రమం ఉంటుందని నాయుడు తెలిపారు. పోటీలలో పాల్గొనే ప్రతి నాటికకు పదహారువేల రూపాయలు పారితోషకం ఇస్తామని ఉత్తమ ప్రదర్శనకు 5000 ద్వితీయ ప్రదర్శనకు 3000 రూపాయలు బహుకరిస్తామన్నారు. వ్యక్తిగత బహుమతులు పొందిన వారికి 2000 రూపాయలు నగదు అందజేస్తామని నాయుడు తెలిపారు.

## ఫార్మాసిటీలో అక్రమ బోర్లు మూసివేయాలని వినతి



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** జవహర్లాల్ నెహ్రూ ఫార్మసిటీ లో అక్రమంగా తవ్వకాలు సాగిస్తున్న బోరు వెల్స్ వెంటనే మూసివేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిసెట్టి సత్యనారాయణ సోమవారం జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ వెంకటరమణ కు ఫిర్యాదు చేశారు. తాడి సర్వే నెంబర్ 116లో అక్రమంగా ప్రభుత్వ భూమిని ఆక్రమించిన రాంకీపై చర్యలు తీసుకోవాలని తానం గ్రామానికి పక్కనే రసాయనికవ్యర్థ జలాలను నిల్వ చేయడానికి తవ్విన చెరువును మూసివేయాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ నిబంధనలను ఉల్లంఘించి తవ్వకాల సాగిస్తున్న బోర్లను వెంటనే మూసివేసి సమగ్ర విచారణ చేసి రాంకీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని అన్నారు. పక్కనేఉన్న గ్రామాల్లో కాలుష్యం తీవ్రంగా పెరిగిందని తాడి గ్రామం తరలింపుకు చర్యలు చేపట్టాలని లంకెలపాలెం బొద్దపువానిపాలెం, సాలాపువాని పాలెం, పరవాడ, కాలుష్యంతో అల్లాడుతున్నాయని ఈ ఫిర్యాదులో పేర్కొన్నారు.



చోడవరం లాయర్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్నికల్లో కాండ్రేగుల డేవిడ్ అధ్యక్షుడిగా గెలుపొందారు. **(విశాఖ సమాచారమ్), చోడవరం.**

## 11 కోట్ల రూపాయలతో అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మ వారి ఆలయ పునర్నిర్మాణం

### జూన్ 1న శంకుస్థాపనకు సన్నాహాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరుగాంచిన అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారి ఆలయాన్ని సుమారు 11 కోట్ల రూపాయలతో పునర్నిర్మాణం చేయనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్, వైసిపి నేత దాడి జయవీర్ తెలిపారు. నూకాంబిక అమ్మవారి ఆలయ సమావేశ హాల్లో జరిగిన పత్రిక విలేకరుల సమావేశం లో మాట్లాడారు. జూన్ 1వ తేదీన ఆలయ పునర్నిర్మానం పనులకు మంత్రి అమర్నాథ్, పార్లమెంట్ సభ్యురాలు బివి సత్యవతి ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమాలు జరుగునున్నట్టు తెలిపారు. ముందుగా అమ్మవారి గర్భాలయం ,అంతరాలయం, ఆలయ ప్రకారం పనులు ప్రారంభమవుతాయని పూర్తి రాతి కట్టుతో సర్వాంగ సుందరంగా ఆలయ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న రాజగోపురం తో పాటు మరో మూడు రాజగోపురాలు నిర్మించేందుకు సన్నహాలు జరుగుతున్నాయని తెలిపారు. స్థపతి పరమేశ్వరప్ప, దేవాదాయ శాఖ ఇంజనీర్ల నేతృత్వంలో ఆలయం నిర్మాణ పనులు జరుగుతాయి అన్నారు. ఇప్పటికే స్థపతి పరమేశ్వరప్ప నూతన ఆలయ నమూనాను రూపొందించారని తెలిపారు.

**పూర్తి అయిన ఉత్సవ ఏర్పాట్లు ....**

శ్రీ నూకంబిక అమ్మవారి కొత్త అమావాస్య పండగ 21న జరుగుతున్న సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తుల కోసం ఏర్పాట్లు పూర్తి అయ్యాయని తెలిపారు. జాతర ఉత్సవాల సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు స్వచ్ఛంద సంస్థల ద్వారా స్వచ్ఛమైన తాగునీరు, పాలు మజ్జిగ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా కొత్త అమావాస్య జాతర కు విశాఖపట్నం సముద్రతీరంలో ఉన్న మత్స్యకారుడు అధిక సంఖ్యలో వస్తుంటారని వారికి ప్రత్యేకంగా భోజనం సదుపాయాలతో పాటు బస చేయడానికి సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు మొబైల్ మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఎన్టీఆర్ వైద్యాలయం డాక్టర్ల ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. భక్తులు సౌకర్యం కోసం ఏటీఎం కౌంటర్ కూడా ఈ ఏడాది నూతనంగా ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. కోవిడ్ వంటి మహమ్మారి లను దృష్టిలో పెట్టుకొని పూర్తిస్థాయిలో ఆలయ ప్రాంతమంతా శానిటైజేషన్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వీఐపీలు, వీవీఐపీలు ప్రత్యేక దర్శనాలు కల్పించేందుకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేస్తూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు.

**ఆలయ చరిత్ర....**

సుమారు 600ఏళ్ల క్రితం 145వ సంవత్సరంలో శ్రీ నూకాంబిక అమ్మవారు తొలుత కాకతంబగా ఇక్కడ ప్రకటించ పడింది. ఆర్కాట్ నవాబు దగ్గర సైన్యాధిపతిగా పనిచేసిన





కాకర్లపూడి అప్పలరాజు కలింగ ఆంధ్ర ప్రభువైన బహు బలేంద్రుని ఓడించి అనకాపల్లి కేంద్రంగా రాజ్యాన్ని ఏర్పాటు చేసుకొని ఇప్పుడు గవరపాలెం ప్రాంతంలో శత్రు దుర్భేద్యమైన కోటను ఏర్పాటు చేసుకున్నారు. కోటకు దక్షిణాన కాకతంబాంబు వారి ఆలయాన్ని నిర్మించారు తరువాత కాలంలో అప్పలరాజు వంశీయుడైన జగన్నాథరాజును పాయకరావుపేట వద్ద జరిగిన యుద్ధంలో బ్రిటిష్ వారు నియమించారు. విజయనగరం రాజులు కాగతాంబ పేరును నూకాంబిక అమ్మవారిగా కొలిచేవారు. తర్వాత కాలంలో గోడి జగన్నాథరాజును అనకాపల్లి కోటకు సామంత రాజుగా విజయనగరం రాజు నియమించారు బ్రిటిష్ వారికి పనులు చెల్లించకపోవడంతో కోటను వేలం వేశారు వైరు చర్ల ఆనంద గజపతిరాజు వేలంపాటలో కోటను సొంతం చేసుకున్నారు 1935లో దేవాదాయశాఖ ఆధీనంలోకి ఆలయం వచ్చింది నాటి నుండి ఆలయం దినదినాభివృద్ధి చెందుతూ ఎంతో సుందరంగా తీర్చిదిద్దబడింది 40 వసతి గదులు కాంప్లెక్స్ కళ్యాణ మండపాలు వంటివి భక్తులకు యాత్రికులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించబడ్డాయి.. కొత్త అమావాస్య సందర్భంగా ఈనెల 20 నుండి వచ్చేనెల 20వ తేదీ వరకు అత్యంత వైభవంగా ఉత్సవాలు నిర్వహించబడతాయని ఆలయ ఈవో చంద్రశేఖర్ తెలిపారు.

# స్పందనకు 243 అర్జీలు



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ప్రతి సోమవారం స్పందన కార్యక్రమానికి వచ్చే అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్. ఇలక్కియ అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయ స్పందన సమావేశ మందిరంలో జిల్లాస్థాయి స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్వో కె.శ్రీధర్‌రెడ్డి, జెడ్పీ సీఈవో ఎన్‌వీవీ సత్యనారాయణ, కెఎస్ఈజెడ్ ప్రత్యేక డీప్యూటీ కలెక్టరు కె.మనోరమ, డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణిలతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం 243 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిర్దేశ గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. అధికారులు ఇచ్చే పరిష్కార నివేదికకు అర్జీదారుని సమస్యకు సంబంధించిన ఫోటోలను తప్పనిసరిగా జత చేయాలన్నారు. జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయి అధికారులకు మార్గనిర్దేశనం చేస్తూ అర్జీలు పరిష్కారమయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు , కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఎమ్మెల్యేలపై వైసీపీ ఎమ్మెల్యేలు దాడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలోనే బ్లాక్ డే



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ప్రజా సమస్యలపై పోరాడుతున్న ప్రతిపక్ష శాసనసభ్యులపై అసెంబ్లీలో వైసీపీ ఎమ్మెల్యేలు దాడి చేయడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలోనే బ్లాక్ డే అని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి వనమాడి కొండబాబు విమర్శించారు.

కొండబాబు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ శాసనసభ్యుడు డోల బాల వీరాంజనేయ స్వామి మరియు తెలుగు దేశం పార్టీ సీనియర్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారి పై వైసీపీ శాసనసభ్యులు చేసిన దాడి శాసనసభ చరిత్రలోనే అత్యంత దుర్దినమని, ప్రతిపక్షాల గొంతు నొక్కే జీఓ నెంబర్ 1 రద్దు చేయాలని కోరుతూ, అసెంబ్లీలో స్పీకర్ పోడియం వద్ద నిరసన తెలియజేస్తున్న తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులపై వైసీపీ శాసనసభ్యులు నోటి దురుసుతో ఇష్టారాజ్యంగా వ్యవహరించడమే కాకుండా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులపై ఇలా దాడులు చేయడం వైసీపీ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని, జగన్ రెడ్డి ప్రోద్భలంతో ఒక వ్యూహంతోనే తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే లపై దాడి చేసారని, చట్టసభలకు మచ్చ తెచ్చే విధంగా వైసిపి శాసనసభ్యులు వ్యవహరిస్తున్నారని, ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో వైసిపి నాయకులు పిచ్చెక్కి ఇలాంటి చర్యలు చేపడుతున్నారని, ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న వారిపై దాడులు చేస్తున్న వైసీపీ శాసనసభ్యులకు ప్రజలే బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.

## అసెంబ్లీలో ఎమ్మెల్యేలపై దాడి ఘటనపై టిడిపి కార్యాచరణ



**అమరావతి:** జీవో నెంబర్-1 అసెంబ్లీ లో ఎమ్మెల్యేలపై దాడి ఘటనపై తెలుగుదేశం పార్టీ కార్యాచరణ ప్రకటించింది. ఎమ్మెల్యేలపై దాడి చేసిన అంశాన్ని ప్రజల్లోకి తీసుకువెళతామని టీడీపీ అధినేత చంద్రబాబు (ప్రకటించారు. ఈ నెల 25 తేదీ నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల పర్యటనలు ఉంటాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజులపాటు పర్యటనలు చేస్తామని, వైసీపీ దుర్మార్గాలపై ప్రజలకు వివరిస్తామని చంద్రబాబు తెలిపారు. ఇదే అంశాలపై ఢిల్లీకి కూడా వెళతామని అన్నారు.ఈ సందర్బంగా చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ జీవో నెంబర్-1 జారీ చేసిన ఈ ప్రభుత్వానికి సిగ్గు ఉందా..? అని ప్రశ్నించారు. అసెంబ్లీలో జరిగిన ఘటన చూస్తుంటే కోపం వచ్చేస్తోందన్నారు. జీవో నెంబర్-1ను రద్దు చేయమని అడగడం తప్పా..?.. ఆగస్టు సంక్షోభంలోనూ.. తెలంగాణ ఉద్యమం సందర్భంలోనూ.. సభలో ఎమ్మెల్యేలను కొట్టలేదని, ఇలాంటి పరిణామాలు ఎప్పుడూ జరగలేదని అన్నారు. ఇవాళ అసెంబ్లీలో జరిగిన ఘటన చరిత్రలో చీకటి రోజని.. డోలా వీరాంజనేయ స్వామి పై దాడి చేసి.. తిరిగి టీడీపీనే దాడి చేసిందని వైసీపీ ఎమ్మెల్యేలు అంటున్నారని మండిపడ్డారు.పెద్ద మనిషి గోరంట్ల బుచ్చయ్య చౌదరి మీదకు వస్తారా..?.. స్వామి మీద చేయి వేయకుండా-చూసుకోలేకపోయాననే బాధ నాకెప్పుడూ ఉంటుందని, వైసీపీని వదిలిపెట్టేదే లేదని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రతిపక్ష సభ్యులపై దాడులు చేయాలనే ఆలోచన తనకెప్పుడూ రాలేదన్నారు. బాబాయ్ గొడ్డలిపోటు, కోడి కత్తి డ్రామా తరహాలోనే ఇప్పుడు సభలో వైసీపీ వ్యవహారం ఉందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వచ్చింది చిన్న గాలేనని.. రాబోయేది సునామీ అని అన్నారు. ఇక్కడ ఎవ్వరూ శాశ్వతం కాదని.. కానీ అసెంబ్లీ శాశ్వతమని అన్నారు. ఇవాళ జరిగిన సంఘటన చరిత్రలో చీకటి రోజుగా మిగిలిపోతుందన్నారు.

## ఏయూ బి.ఈడి స్పెషల్ ఎడ్యుకేషన్‌కు ఆర్‌సిఐ గుర్తింపు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం బిఈడి స్పెషల్ ఎడ్యుకేషన్ కోర్సుకు రీహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గుర్తింపు లభించింది. ఇటీవల ఏయూను సందర్శించిన ఆర్‌సిఐ నిపుణుల కమిటీ సభ్యులు ఏయూలో కోర్సు నిర్వహణకు అవసరమైన మౌళిక వసతులు, సదుపాయాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. నిపుణుల నివేదిక అధారంగా ఆర్‌సిఐ గుర్తింపును ప్రకటించింది. రెండు సంవత్సరాల కాలవ వ్యవధితో బిఈడి స్పెషల్ ఎడ్యుకేషన్ కోర్సును ఏయూ నిర్వహిస్తుంది. ఒక్కో సంవత్సరం 30 మందికి ప్రవేశం కల్పిస్తారు. 2027 సంవత్సరం వరకు కోర్సు నిర్వహణకు ఆర్‌సిఐ అనుమతి అందించింది. ఈ సందర్భంగా ఆర్‌సిఐ అందించిన ఉత్తర్వులను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డికి విద్య విభాగాధిపతి ఆచార్య టి. షారోన్ రాజు అందజేశారు. ఆర్‌సిఐ అనుమతి లభించడం పట్ల వీసీ హర్షం వ్యక్తం చేశారు. కోర్సు నిర్వహణ పటిష్టంగా జరపాలన్నారు.

## నీట్ పీజీ ర్యాంకర్‌కు ఎంపీ ఎంవీవీ అభినందన



**కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్):** నీట్ పీజీ 2023లో ఆల్ ఇండియా 750వ ర్యాంకు సాధించిన ఐశ్వర్యమిని సిద్ధానాతిని విశాఖపట్నం పార్లిమెంట్ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణ గారు అభినందించారు. ఈసందర్భంగా ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ ఎనలేని కృషి, పట్టుదల, ఖఠోర శ్రమతో ఇలాంటి విజయాలు సాధ్యమనీ, ఇలానే భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన శిఖరాలు అధిరోహిస్తూ పేద రోగులకు మంచి సేవలను అందించాలని కోరారు. ఐశ్వర్యమిని ఎంసెట్ 2016లో 127 ర్యాంక్ సాధించి, విశాఖపట్నంలోని ఆంధ్రా మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ చదివారని గుర్తుచేసుకున్నారు.

ఆమె తండ్రి డాక్టర్ నవీన్ సిద్ధానాతి ప్రభుత్వ వైద్య కళాశాలలో జనరల్ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ మరియు తల్లి పద్మావతి గృహిణి.

## చంద్రబాబుకు కృతజ్ఞత తెలిపిన నాగ జగదీష్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు విజయాన్ని పురస్కరించుకొని ఈరోజు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరి లో తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు మాజీముఖ్యమంత్రినారాచంద్రబాబునాయుడును కలుసుకొని పుష్పగుచ్చం అందించిన తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు అభినందనలు తెలియజేశారు. నాగ జగదీష్ మాట్లాడుతూ టెలి కాన్ఫరెన్స్, వీడియో కాన్ఫరెన్స్ లో మీరు అందించిన సూచనలు సలహాలు తీసుకుని అభ్యర్థి విజయానికి అందరమూ సమన్వయ %శి%తో ముందుకు వెళ్లి అత్యధిక మెజార్టీ సాధించామని, ఎన్నికల్లో మీరు తీసుకున్న నిర్ణయం వల్ల రెండో ప్రాధాన్యతను ఓటు కలిసొచ్చిందని అలాగే అభ్యర్థి చిరంజీవ రావు గావడం కలిసి వచ్చిందని నాగ జగదీష్ అన్నారు. నాగ జగదీష్ తొ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్ని బాలాజీ చంద్రబాబును శాలువాతో సత్కరించారు.

# జిల్లాలో 40,164 మందికి రూ.23.9 కోట్లు విద్యా దీవెన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో 40,164 మంది విద్యార్థులకు రూ.23 కోట్ల 89 లక్షల 70 వేల 179 లు జగనన్న విద్యా దీవెన నిధులు విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిడి అజయ్ బాబు విద్యార్థుల తల్లిదండ్రులకు చెక్కును అందజేశారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నిర్వహించిన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి అధికారులు, విద్యార్థులు, తల్లులు వీక్షించారు. జిల్లాలో వెనుకబడిన కులాల సంక్షేమ శాఖ క్రింద 36,474 మంది విద్యార్థులకు రూ.21.07 కోట్లు,సాంఘీక సంక్షేమ శాఖ క్రింద 29 40 మంది విద్యార్థులకు రూ.2.46 కోట్లు, గిరిజన సంక్షేమ శాఖ క్రింద 498 మంది విద్యార్థులకు రూ.20. 64 లక్షలు, ముస్లిం మైనారిటీ సంక్షేమం క్రింద 252 మంది విద్యార్థులకు రూ.15. 83 లక్షలు జమ చేయడం జరిగింది. అనకాపల్లి నియోజకవర్గంలో 6,077 మంది విద్యార్థులకు రూ.3.90 కోట్లు, చోడవరం నియోజకవర్గంలో 6,651 మంది విద్యార్థులకు రూ.37.42 కోట్లు, మాడుగుల నియోజకవర్గంలో 5,880 మంది విద్యార్థులకు రూ. 3.25 కోట్లు, నర్సీపట్నం నియోజకవర్గంలో 6,103 మంది విద్యార్థులకు రూ.3.67 కోట్లు, పాయకరావుపేట నియోజకవర్గంలో 5,942 మంది విద్యార్థులకు రూ 3.41 కోట్లు, పెందుర్తి నియోజకవర్గంలో 3,253 మంది విద్యార్థులకు రూ 21.27 కోట్లు, ఎలమంచిలి నియోజకవర్గంలో 6,258 మందికి రూ 37.9 కోట్లు జమ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిడి విజయ్ బాబు, బీసీ సంక్షేమ శాఖ ఏ ఎస్ డబ్ల్యూ సురేష్, లబ్ధిదారులైన విద్యార్థులు వారి తల్లులు పాల్గొన్నారు.

# ఏయూ ప్రగతిపట్ల పూర్వవిద్యార్థుల హర్షం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల 1979-83 బ్యాచ్ విద్యార్థులు సోమవారం ఏయూను సందర్శించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో సమావేశమయ్యారు. ఏయూను నూతన లక్ష్యాల దిశగా నడిపిస్తున్న విధానం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వర్తమాన తరం విద్యార్థులను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్న విధానం, విద్యార్థులను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే దిశగా జరిగిన అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని వీసీ ప్రసాద రెడ్డి వివరించారు. శతాబ్ధి వేడుకలకు సిద్దమవుతున్న ఆంధ్రవిశ్వవిద్యాలం అద్వితీయ ప్రగతిని సాదిస్తోందని పూర్వవిద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం పూర్వవిద్యార్థుల సహకారంతో నిర్మితమవుతున్న హాస్టల్ భవనం పురోగతిని స్వయంగా పరిశీలించారు.

# స్పందన వినతులను నాణ్యతతో పరిష్కరించండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్పందన వినతుల పరిష్కారంలో నాణ్యతా ప్రమాణాలు పాటించి నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశమందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పన కుమారితో కలిసి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ స్పందన వినతుల పరిష్కారంలో నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరచుకొని పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. స్పందన కార్యక్రమంలో స్వీకరించే ప్రతి దరఖాస్తును 24 గంటల్లో ఓపెన్ చేసి పరిష్కరించడమా లేదా తిరస్కరించడమా అనే అంశాలపై వివరణ ఇవ్వాలని తిరస్కరించదలిస్తే సరైన కారణాలు తెలపాలన్నారు. మండల స్థాయిలో కూడా క్వాలిటీ డిస్పోజల్ పెరగాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న స్పందన కార్యక్రమంలో ఏ ఒక్కరు నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శించకుండా జవాబుదారి తనంతో పరిష్కరించాలని, సమస్యల పరిష్కారంపై ప్రతిరోజు అరగంట సమయం కేటాయించాలన్నారు. ఏ ఒక్క దరఖాస్తు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో 207 మంది అర్జీదారులు తమ సమస్యలపై కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తులు సమర్పించారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి వెంకట రమణ మరియు అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి సమస్యలు విన్నవించిన అలజంగి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు సీఎం వైయస్ జగన్ దృష్టికి పలు దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం కొరుతూ ప్రత్యేక భేటీగత వారం రోజులుగా ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో వరుసగా పాల్గొంటు వాస్తున్న పార్వతీపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సోమవారం నాడు అసెంబ్లీ సమావేశాలు అనంతరం రాష్ట్ర సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ని క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధిపై మరింత దృష్టి సారించిన ఎమ్మెల్యే దీర్ఘకాలిక పెండింగ్ ప్రాజెక్టులను త్వరిత గతిన పూర్తి చేసేందుకు, అలానే నియోజకవర్గ పూర్తి స్థాయి అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయమని కోరుతూ సీఎం వైఎస్ జగన్ దృష్టికి తీసుకువెళ్లగా, ఎమ్మెల్యే ని ఆప్యాయంగా పలకరించిన సీఎం వైఎస్ జగన్ సానుకూలంగా స్పందించి నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి హామీ ఇవ్వడం జరిగినది అని ఎమ్మెల్యే తెలియచేశారు.

# బాలికల ఆరోగ్యానికి పోషణ అభియాన్ పథకం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పోషకాహార లోపం, రక్తహీనత, మరియు తక్కువ బరువును అధిగమించేందుకు "పోషణ అభియాన్ పథకం" ఎంతగానో ఉపయోగపడుతుందని మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్ జి.చిన్మయిదేవి తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో "పోషణ అభియాన్ పథకం" నందు పోషణ పంచాయతీలను సిద్ధ పరచడంలో సర్పంచ్ ల పాత్ర పై అవగాహన కార్యక్రమాన్నిమహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్ జి.చిన్మయిదేవి అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "పోషణ్ అభియాన్ పథకం" ద్వారా యుక్తవయస్సులో ఉన్న బాలికలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు మరియు 0-6 సంవత్సరాల వయస్సు నుండి పిల్లల పోషకాహార స్థితిపై దృష్టి పెట్టడం మన్నారు. ఈ కార్యక్రమం, సాంకేతికత, కన్వర్జెన్స్ మరియు కమ్యూనిటీ ప్రమేయం ద్వారా లక్ష్యంగా ఉన్న విధానంతో పిల్లలలో అద్భుతమైన, పోషకాహార లోపం, రక్తహీనత మరియు తక్కువ బరువును తగ్గించడానికి కృషి చేస్తుందన్నారు. అలాగే కౌమారదశలో ఉన్న బాలికలు, గర్భిణీ స్త్రీలు మరియు పాలిచ్చే తల్లులపై దృష్టి సారిస్తుందని పోషకాహార లోపాన్ని సమగ్రంగా పరిష్కరించడం ముఖ్య లక్ష్యంమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వరి, రీజినల్ ఆర్గనైజర్ మాధవి వర్మ, కేర్ ఇండియా సభ్యులు సుబ్రహ్మణ్యం, శ్రీమతి వాసవి విల్లా, మహిళా కమిషన్ సభ్యురాలు దేవి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, జిల్లా మహిళా సర్పంచులు, గ్రామస్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

# జివిఎంసిలో "స్పందన"కు 74 వినతులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జివిఎంసి ప్రధాన కార్యాలయంలో మీటింగ్ హాలు నందు "స్పందన" కార్యక్రమంను జివిఎంసి కమిషనర్ పి రాజా బాబు ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ ఎస్ ఎస్ వర్మ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ "స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులు స్వీకరించామని వాటిలో ఒకటవ జోన్ కు 1, రెండవ జోన్ కు 7, మూడువ జోన్ కు 16, నాల్గవ జోన్ కు 10, ఐదవ జోన్ కు 12, ఆరువ జోనుకు 14, ఏడవ జోన్ కు 1, ఎనిమిదివ జోన్ కు 9, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 4 ఫిర్యాదులు, మొత్తము 74 ఫిర్యాదులు వచ్చయన్నారు. వీటిలో పరిపాలన & అక్కౌంట్స్ కు 2, రెవెన్యూ నకు 12, ప్రజారోగ్యానికి 3, టౌన్ ప్లానింగ్ కు 37, ఇంజినీరింగ్ కు 11, హార్టికల్చర్ కు 3, యుసిడికి 6 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిశీలించి ఈ ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

ప్రతివారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న "స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరిస్తున్న వినతులు, సలహాల అంశాలపై ఆయా విభాగాధిపతులు చేపట్టిన చర్యలకు సంబంధించి వివరాలతో కూడిన సమాచారంతో..., ఆ తరువాత వారం వచ్చే "స్పందన" కార్యక్రమానికి ముందుగా సమర్పించవలసిన వివరాలుతో ఆయా విభాగాధిపతులు సిద్ధం చేయాలని తెలిపారు. ఆయా వివరాలను తరువాత వారంలో సమర్పించడం వలన నిర్ణీత సమయంలో ఎన్ని సమస్యలు పరిష్కారం అవుతున్నాయో తెలుసుకోవడానికి వీలుగా ఉంటుందని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసి రావు, పట్టణ ప్రణాళిక అధికారి బి సురేష్ కుమార్, డిసి(రెవెన్యూ) ఫణిరాం, రీజనల్ ఫైర్ ఆఫీసర్ సి హెచ్ కృపావాసం, ఎఫ్.ఎ %డ% ఎ.ఓ మల్లికాంబ, డిపిఓ చంద్రిక, పిఓ(యుసిడి) సూర్యకళ, డిసిపిలు, ఎసిపిలు, పర్యవేక్షక ఇంజినీర్లు, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


WANTED DISTRIBUTERS

Fitearly

A food supplement powder to drink with milk to regain Energy. Purely without sugar and Very Very Tasty.

IQ Up-HG

A food supplement for school and college going GIRLS to Improve Memory power, Growth, balance Harmones and keep ENERGYTIC.

IQ Up-HB

An interesting and tasty food supplement for school and college going boys to improve concentration on study, sports, memory, IQ, fitness and keeps always ENERGYTIC.

These Three products are manufactured by shri Akella Subrahmanya Sharma, M.D., Herbindo pvt.ltd. Hyderabad.

* Marketing and Business promotion Support is offered for Distributors.

Minimum Investment :

Rs. 25,000/- Only

Atractive profits and lagre Sales assured.

Contact : 9393949345

S.V.Rao, Visakhapatnam



మెగా బ్రాహ్మణ వివాహ వేదిక

తెలుగు బ్రాహ్మణ వధూవరుల

వివాహ పరిచయ కార్యక్రమం

విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం

9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003



తేది : 26-03-2023, (ఆదివారం)

సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.

శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు,

హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై,

బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ

నగరాలలో పనిచేస్తున్న సుమారు

500 మంది వధూవరుల వివరములతో...

రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు :

9393949345, 8074541283



VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,

Visakhapatnam : Cell : 9346314199, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921,

Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488